

2వ పేజీలో...

## కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య

తెలంగాణలో ఒక రోజు ముందుగానే దసరా పండుగ

ప్రజలే నా ప్రాణం, మంత్రి కోమటిరెడ్డి


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 12, అక్టోబర్ 2024 16 పేజీలు


# దసరా వేళ.. ధరల మోత



నింగి నంటిన వంట నూనెల ధరలు

ధరల నియంత్రణలో విఫలమైన పాలకులు

పెరుగుతున్న ఖర్చుతో ఇబ్బందులు



2 లో..

### భారమైన నిత్యావసర వస్తువుల ధరలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రోజు రోజుకూ నిత్యవసర వస్తువుల ధరలు నింగిని అంటుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదాయం తగ్గుతుంది. ఖర్చులు పెరుగుతుండడంతో ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. గత సంవత్సరకాలంగా ధరలు పెరుగుతున్నాయి తప్ప అదుపులోకి రావడం లేదు. పండుగలు వస్తున్నాయంటే ధరలు మరింత పెంచుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని ప్రజలు విమర్శిస్తున్నారు. వంట నూనెల ధరలు, పప్పులు, ఉల్లి, వెల్లుల్లి తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారు.

దసరా పండుగ వేళ ప్రజలపై మోయలేని భారం పడటంతో తప్పని పరిస్థితిల్లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయక తప్పడం లేదు. ఒక వైపు కూరగాయల ధరలు మరోవైపు నిత్యవసర వస్తువుల ధరల పెంపు ప్రజలపై అధిక భారాన్ని మోపింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెరిగిన ధరలను అదుపు చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నారు. బతుకమ్మ సంబరాలు ప్రారంభం నుండి ధరలు పెంచుతూ



# హోటల్ రూముల్లో రహస్య మంతనాలు ..?

అక్రమార్కులతో చేతులు కలిపిన అధికారులు ..?

గుట్టల విధ్వంసానికి ఇప్పట్లో కళ్లెం పడేనా ?

క్వారీ, కంకర మిల్లుల్లో బినామీలదే హవా

లక్షల్లో చేతులు మారుతున్న ముడుపులు ?

**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ క్వారీలలో నిబంధనలకు తూట్లు పొడుస్తున్న బాగోతాలపై ప్రభాతవార్త రోజుకో శీర్షికతో ఉతికి ఆరేస్తుండడంతో సంబందిత అధికారులు ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు. అనుమతులు ఒక చోట ... తవ్వకాలు జరిపేది మరో చోట క్వారీలను నిర్వహిస్తున్న విలువైన ఖనిజ సంపదను నిట్ట నిలువునా విధ్వంసాలు సృష్టిస్తూ దోచుకుపోతున్న దానిని నిరోధించాల్సిన సంబంధిత అధికారులు బాధ్యతలు నావి

కావు అంటూ ఇతర శాఖలపై తోసేస్తూ తమ తప్పులేవి లేవన్నట్లుగా జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు చేరవేస్తున్న వైనంపై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి నివేదిక తెప్పించుకున్న పనిలో ప్రత్యేక దృష్టి సారించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత కొంత కాలంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి, తదితర మండలాలలో క్వారీ, కంకర మిల్లులు పుట్టుకొస్తూ దశాబ్దాల తరబడి అనుమతులు పొందుతూ బినామీ చేతుల్లో కొంతమంది క్వారీ నిర్వహకులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. చట్టంలోని నిబంధనలను అడ్డం పెట్టుకుని దొడ్డి దారిన లీజుల పేరుతో క్వారీలను నిర్వహిస్తున్న అక్రమ క్వారీ నిర్వహకులు అధికారుల

2 లో..

# ఆరోగ్య కేంద్రంలో స్థలం లేక దూరమవుతున్న ఎయిమ్స్ సేవలు

2లో...

**ప్రభాతవార్త బొమ్మలరామారం:** గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ ఆసుపత్రిని నియోజకవర్గంలోని బీబీనగర్‌కు మంజూరు చేశారు. దానిని గ్రామీణ ప్రాంతాలకు విస్తరణకు చేయడానికి బొమ్మలరామారం మండలాన్ని ఎన్నుకోగా 20 పడగలది నిర్మాణం కోసం 18 కోట్లు మంజూరు చేయగా త్వరలో దానికి మంగళం పాడే పరిస్థితులు నెలకొన్నాయి.

మండలంలోని ఆరోగ్య కేంద్రంలో స్థలం లేక ఎయిమ్స్ సబ్ సెంటర్ సేవలు దూరం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే బీబీనగర్‌లో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రి వారు బొమ్మలరామారం మండలాన్ని దత్తత చేసుకొని సబ్ సెంటర్ ఏర్పాటు చేసుకొని సేవలందిస్తున్నారు. ప్రస్తుతం మండల ఆరోగ్య కేంద్రంఓల వారి సేవలను గదులు లేక ఉన్న వాటితోనే వైద్యులను నర్సులను ఎయిమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఇక్కడికి పంపించి

-స్థలం సేకరణలో కొనసాగుతున్న జాప్యం

-ఎగిరిపోనున్న ఎయిమ్స్ సేవలు

-18 కోట్లు మంజూరు చేసిన ఉపయోగించుకోకపోవడం విడ్డూరం

# దసరా వేళ ధరల మోత

వస్తున్నారు. గత నాలుగైదు మాసాలుగా ధరలను పరిశీలిస్తే పెరుగుతూ వచ్చాయి. గత నెల సన్ఫ్లవర్ ఆయిల్ లీటరు 105 రూపాయలు ధర ఉండగా ప్రస్తుతము లీటరు ధర 135 రూపాయాలకు పెంచారు. గత నెలతో పోలిస్తే అన్ని రకాల సరుకుల ధరలు పెరిగాయి. పాయాయిల్ లీటరు ధర 85 రూపాయలు గత నెలలో ఉండగా ప్రస్తుతము 125 రూపాయలకు చేరింది. పల్లి నూనె లీటర్ 145 రూపాయల నుండి 155 రూపాయలకు చేరింది. కందిపప్పు కిలో 145 రూపాయలు ఉండగా ప్రస్తుతము 165 రూపాయలకు చేరింది. శనగపప్పు కిలో 85 రూపాయలు ఉండగా ప్రస్తుతం 100 రూపాయలకు పెరిగింది. వెల్లుల్లి కిలో 250 రూపాయలు ఉండగా ప్రస్తుతం 350 రూపాయలకు పెరిగింది. బతుకమ్మ సంబరాలు ప్రారంభమైనప్పటినుండి ఇళ్లలో వంట నూనెలతో పిండి వంటలు తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ క్రమంలో ధరలు విపరీతంగా పెరగడంతో పిండి వంటలు తయారు చేయాలంటే భారమైంది. బతుకమ్మ సంబరాలు పూర్తయి దరసరా పండగ వచ్చేసరికి ధరలు మరింత పెరిగాయి. 2000 రూపాయలు తీసుకొని కిరాణ దుకాణానికి వెళ్తే చిన్న సరుకులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంట నూనెలు, పలు రకాల పంప్పుల ధరలపై కిలో 30 నుంచి 40 రూపాయలకు పెరగడంతో సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు చుక్కల నంటాయి. కిలో టమాట వంద రూపాయలు ధర పలుకుతుంది. కిలో ఆలుగడ్డ 70 నుంచి 80 రూపాయల ధర పలుకుతుంది. దోసకాయలు కిలో 50 నుంచి 60 రూపాయలకు దర చేరింది. కొనబోతే కొరివి అమ్మపోతే అడవి అన్న చందంగా తయారైందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే పెట్రోలు, డీజీలు, గ్యాస్ దరలు పెంచడంతో ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు పెరగడంతో ఏమి పాలు పోనీ స్థితిలో ఉండిపోయారు. ఉల్లి గడ్డ కూడా ఎక్కువగా వంటల్లో వాడుతారు. ఉల్లిగడ్డ లేకుండా పిండి వంటలు, కూరలు తయారు చేయలేరు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన దరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# హోటల్ రూముల్లో రహస్య మంతనాలు ..?

కన్నుసన్నల్లో దర్జాగా కోట్లాది రూపాయల విలువ చేసే ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రధానంగా బొమ్మలరామారం మండలంలోని పేరారం, మర్యాల, రామలింగంపల్లి, బొమ్మలరామారం, పెద్దపర్వతాపురంతో పాటు చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, పోచంపల్లి మండలంలోని గుట్టలను రోజు రోజుకు మైనింగ్ అక్రమార్కులు కరగదీస్తున్నారే తప్ప నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగవేస్తున్న అక్రమార్కులపై కొరడా జులిపించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఫలితంగా మైనింగ్ మాఫియా నిర్వహకులు ఆడిందే ఆట ... పాడిందే పాటగా మైనింగ్ నిర్వహణకు అడ్డురాకుండా సంబంధిత అధికారులకు అమ్యామ్యాలు అంటగడుతూ క్షేత్రస్థాయిలోకి రాకుండా తమ పలుకుబడిని ఉపయోగిస్తూ గుట్టలను బాంబుల మోతతో విధ్వంసాలు సృష్టిస్తూ ఖనిజ సంపదను యద్ధేశ్చగా దారి మళ్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ... అధికారుల నుంచి అనుమతులు పొందిన పరిధిని దాటి ఎక్కడా క్వారీల నిర్వహకులు తవ్వకాలు జరగడం లేదంటూ నీతి బోధనలు చేసిన అధికారులే ఇప్పటి వరకు కొంతమంది క్వారీ నిర్వహకులు నిబంధనలను విస్మరించి తవ్వకాలు జరిపినందున సంబంధిత వ్యక్తులకు సుమారుగా రూ.15,95,050ల జరిమానా విధించినట్లు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం గమనార్హం. ఇప్పటి వరకు నిబందనలను అతిక్రమించి దొడ్డి దారిన ఖనిజ సంపదను దోచుకుపోతున్నా స్పందించని మైనింగ్ శాఖ ఎట్టకేలకు 30 క్వారీ నిర్వహకులకు నోటీసులు జారీ చేసినట్లు నివేదికలో వెల్లడించారు. వాస్తవంగా జిల్లా పరిదిలో 78 క్వారీ లీజులు మంజూరు కాగా అందులో 1 పెద్ద తరహా ఖనిజానికి, 77 చిన్న తరహా ఖనిజానికి అనుమతులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో 44 కంకర మిల్లులు, ఒకటి క్వార్జ్, సెల్ఫ్‌పార్ట్, గ్రానైట్, కటింగ్, పాల్సింగ్ మిల్లులకు మినరల్ డీలర్ లైసెన్స్‌లు ఉన్నట్లు మైనింగ్ శాఖ పేర్కొంటున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం అనధికారికంగా బొమ్మలరామారం మండలం పోచంపల్లి మండలంలో ఆ అక్రమ క్వారీలు యద్ధేశ్చగా కొనసాగుతున్నా వాటిపై ఏనాడు దృష్టి సారించకపోవడంతో పాటు ఎవరైనా ఫిర్యాదులు చేస్తే క్వారీ నిర్వహకులతో బెదిరింపులు చేసేందుకే ఉసి గొలుపుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న క్వారీలలో నిబంధనలను విస్మరించడంతో పాటు దొడ్డి దారిన పేలుడు పదార్దాలను తీసుకు వచ్చి భూకంపాలను తలపించే తరహాలో క్వారీ నిర్వహణ ప్రదేశాల్లో బాంబుల మోతలు మోగిస్తుండడంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీసే ప్రజలకు అండగా నిలవాల్సిన అధికార యంత్రాంగం సైతం అటువైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు లేకపోలేదు. కాగా ... క్వారీ లీజుదారులు ఖనిజ సంపదను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా బ్లాస్టింగ్, పేలుడు పదార్ధాల వినియోగం కొరకు సంబందిత రెవెన్యూ, పెట్రోలియం, ఎక్స్‌ఫ్లోసిస్, సేఫ్టీ ఆర్గనైజేషన్ నుంచి విదిగా లైసెన్స్‌లు అనుమతి పొందాల్సి ఉంది. ఇట్టి బ్లాస్టింగ్, పేలుడు పదార్ధాల వినియోగంపై నియంత్రణ, అజుమాయిషి సంబంధిత పోలీసు విభాగమే చూస్తుందని, ఇందులో ఏ మాత్రం తమ ప్రమేయం ఉండబోదని మైనింగ్ శాఖ నిర్వహకులు నివేదికలు జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. క్వారీల తవ్వక ప్రదేశాల్లో రక్షణ చర్యల నిమిత్తం కేంద్రం ప్రభుత్వం విభాగమైన డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ విభాగం వారు అనుమతించినా నిబంధనల ప్రకారం మైన్స్ మెట్, ఫోర్మెన్, మైన్స్ మేనేజర్, మొదలగు ఇంజనీరింగ్ పర్యవేక్షణలో గనులు, క్వారీల రక్షణ అంశాలు డీజీఎంఎస్ పరిధిలోకి వస్తాయని, వీటిని విస్మరిస్తే చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంటుందని మైనింగ్ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉండగా ... అక్రమ క్వారీలలో చోటు చేసుకుంటున్న అక్రమాలపై పూర్తి ఆధారాలతో ఏ మండలంలో ఏ గ్రామంలో నిబంధనలను విస్మరిస్తున్నారో స్పష్టమైన ఆదారాలతో సహా ఇటీవల ప్రభాతవార్త వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంటే అందుకు సంబందించిన అధికారుల్లో ఆందోళన నెలకొంది. ఎక్కడ సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తే అక్రమాల,ముడుపుల బండారం వెలుగులోకి వస్తుందోనని భయకంపితులవుతున్నారు. రాచకొండ గుట్టలకు సమీపంలో విలువైన ఖనిజ సంపద నిట్టనిలువునా దోచుకుపోతున్న వాటిని అరికట్టడానికి సంబంధిత అధికారులు అడుగు పెట్టలేకపోవడం వెనుక ఉన్న అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. బాంబుల మోతతో, క్రషర్ల తవ్వకాలతో వాతావరణ కాలుష్యం నెలకొని తాము తీవ్ర ఉక్కిరిబిక్కిరికి గురై అనారోగ్యానికి పాలవుతున్నామని, వీటి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతూ పరిసర గ్రామాల ప్రజలు నేరుగా మైనింగ్, పొల్యూషన్, పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోవడంతో స్థానిక ప్రజాప్రతినిదుల చొరవతో విజిలెన్స్, లోకాయుక్తా మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదులు వెళ్ళినా సమాచారం జిల్లా కలెక్టర్‌కు చేరడంతో క్షేత్రస్థాయిలో పర్యటించి డీజీపీఎస్, ఈటీఎస్ సర్వే చేసి వాస్తవ నివేదికలు సమర్పిం చాలని అధికారులను ఆదేశించినా కార్యాలయాలలో వదిలి క్షేత్రస్థాయిలోకి రాలేకపోతుండడం పట్ల కలెక్టర్ కన్నెర్ర చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ క్రషర్‌లు నిర్వహించలేదంటూ నీతి బోధనలు వల్లించిన మైనింగ్ శాఖ ఎట్టకేలకు రూ.15లక్షల పైచిలుకు నిబందనలను విస్మరించిన క్వారీ నిర్వహకులకు జరిమానా విధించడంతో పాటు మరో 30 క్వారీ నిర్వహకులకు నోటీసులు జారీ చేయడం విశేషం. గత రెండు రోజుల క్రితం జిల్లా స్థాయిలోని మైనింగ్ అనుమతులు ఇచ్చిన శాఖలోని కొంతమంది అధికారులు, అక్రమంగా క్వారీలు నిర్వహించే అక్రమార్కులతో చేతులు కలిపి రహస్య మంతనాలు బోగట్ట. క్వారీ, కంకర మిల్లుల్లో బినామీల హవా కొనసాగుతున్నప్పటికి ఉక్కుపాదం మోపాల్సిన అదికారులకు లక్షల్లో ముడుపులు అందుతున్నాయన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా క్వారీల నిర్వహణకు అనుమతులు ఇచ్చే విభాగాల అధికారులు తమ నుంచి అనుమతులు పొందిన మేరకు క్షేత్రస్థాయిలో పాటిస్తున్నారా ..? విస్మరిస్తున్నారా ..? పర్యటించి అక్రమార్కులపై కొరడా జులిపించకపోతే సంబంధిత మండలాల పరిధిలో క్వారీలతో నష్టపోయే ప్రజలున్యాయస్థానాలను ఆశ్రయించి పోరాటం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు.

# కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్య

**నల్లగొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

కోటీశ్వరుల పిల్లల మాదిరిగానే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నదని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న గంధం వారి గూడెం వద్ద 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పైలన్ ఆవిష్కరించి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదుకోవచ్చని తెలిపారు. ఇంటీగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలల శంకుస్థాపనతో తెలంగాణకు ఒక రోజు ముందుగానే దసరా పండుగ వచ్చిందని అన్నారు. 5000 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలలో మొదటి విడతన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. నల్గొండలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల నిర్మాణాన్ని 8 నెలల్లో పూర్తిచేస్తామని అన్నారు. పేదవానికి చదువు చెప్పిస్తేనే కుటుంబంతో పాటు రాష్ట్రం దేశం బాగుపడుతుందని, అందువల్ల పేదలందరూ తమ పిల్లలను ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. 25 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 70 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, త్వరలోనే మరికొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. రైతుల సంక్షేమంలో భాగంగా ఎకకాలంలో 2లక్షల రూపాయలను రుణమాఫీ చేయడం జరిగిదని, రెండు లక్షల కన్నా మించి రుణాలు ఉన్నావారి రుణాలు కూడా త్వరలోనే మాఫీ చేయనున్నామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో ఎస్ఎల్‌బిసి సొరంగం ద్వారా రెండు పంటలకు సాగునీరు అందించేందుకుగాను, ఎస్ఎల్బీసీ టన్నల్ మిషన్ విడిభాగాలను అమెరికా నుంచి తెప్పించి ఏర్పాటు చేస్తున్నామని, ఎస్ఎల్‌బిసి ద్వారా శ్రీశైలంలో డెడ్ స్టోరేజీలో నీరున్నప్పటికీ సైతం నల్గొండ జిల్లాకు సాగునీరు అందుతుందని తెలిపారు. గత సంవత్సరం కరువు కారణంగా జిల్లాలో పంటలు పండలేదని, ఎస్ఎల్బీసీ పూర్తయితే రెండు సంవత్సరాలలో 4లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కళాశాల పూర్తి చేసేందుకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, పపనులు పూర్తయ్యాయని, నవంబర్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రభుత్వవైద్య కళాశాలను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు నిర్వహించేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇండ్లు లేని పేదవారికి 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, రానున్న నాలుగున్నర సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండడమే కాకుండా అన్ని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందిస్తామని తెలిపారు. 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని, ప్రజలే తన ప్రాణమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలు పేద విద్యార్థులకు ఒక గొప్పవరం అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవచ్చు అని 2014 ముందు నల్గొండలో ఎలాంటి అభివృద్ధిని చూడలేదని, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 12 కోట్ల రూపాయల వ్యయంతో జూనియర్ కళాశాలను కట్టించడమే కాకుండా, 3 కోట్ల రూపాయలతో బొట్టు గూడా ఉన్నత పాఠశాల నిర్మాణానికి నిధులు ఇచ్చిన సంగతిని ఆయన గుర్తుచేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను ప్రామాణిక విద్యను పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం20 నుండి 25 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఈ పాఠశాలలను చేపట్టడం జరిగిందని, నల్గొండ జిల్లాలో నల్గొండ, మునుగోడు నియోజకవర్గాలలో మొదటి విడతన ఈ పాఠశాలల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వెల్లడించారు. కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ సూరిం టిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, డిఈ గణేష్, జెడ్పి సీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిఆ ర్డిఓ శేఖర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికాలు హాజరయ్యారు.

# ఆరోగ్య కేంద్రంలో స్థలం లేక దూరమవుతున్న ఎయిమ్స్ సేవలు..

రోగులను పరీక్షిస్తున్నారు. అయినా ఎయిమ్స్ సేవలు పూర్తిస్థాయిలో అందించడానికి ఎయిమ్స్ వారు మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం రెండు ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలంలో 20 గుంటల భూమిని ఎయిమ్స్ ఆసుపత్రి వారికి కేటాయిస్తే 20 పడకల ఆసుపత్రిని నిర్మించి పూర్తిస్థాయిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అంటున్నారు. ఈ 20 పడకల ఆసుపత్రి కోసం చాలా రోజులుగా ప్రయత్నం స్థానిక నాయకులు చొరవ చూపకపోవటం విడ్డురం. కేంద్ర ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో ఎయిమ్స్ వారు ఈ 20 పడకల ఆసుపత్రి కోసం రూ.18కోట్లను మంజూరు చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 2లో రెండు ఎకరాల భూమిని కేటాయించగా అప్పుడు నాలుగు గదుల్లో ఆసుపత్రి ఉండేది. 09-03-1996లో అప్పటి హోమ్ మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా రూ.2కోట్లతో నూతన ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేయగా 22.10.2000 తేదీన అప్పటి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అప్పటినుండి సేవల అందుతున్న బీబీనగర్‌కు ఎయిమ్స్ ఆసుపత్రి రావడంతో వారు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని దత్తత తీసుకోవాలి అనే నిబంధన ఉంది. దాంట్లో భాగంగా ఎయిమ్స్‌కు 15 కిలోమీటర్ల దూరంలో ఆరోగ్య కేంద్రాన్ని దత్తత తీసుకోవాలని, నిబంధన ఉండడంతో ఆ రేడియస్ దూరంలో మిగతా మండలాలు అణువుగా లేకపోవడంతో బొమ్మలరామరంలోని ఆరోగ్య కేంద్రాన్ని వారు దత్తత తీసుకున్నారు. ఎయిమ్స్ సిబ్బంది ఉండడానికి మండలంలోని మల్యాల గ్రామంలో ఉండేందుకు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కేటాయించింది. దాంట్లో సిబ్బంది, డాక్టర్లు ఉండేందుకు భవనాలు నిర్మాణం చేపడతారు. దాంట్లో భాగంగా నిత్యం డాక్టర్లు, సిబ్బంది తరచూ బీబీనగర్‌లో ఉండే ఎయిమ్స్‌కి వెళ్తూ వస్తుంటారు. అలా 24 గంటల వైద్యం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో ఎయిమ్స్ వారు సేవలందించడానికి అనువుగా ఉంటుంది. అందుకు 20 పడగల గదిని నిర్మించడానికి రూ.18కోట్ల నిధులను మంజూరు చేసుకుంది. అయిన స్థలం లేక నిధులు అలాగే మరుగుతున్నాయి. ఇప్పుదున్న ఆసుపత్రి రెండు ఎకరాలలో కేటాయించిన ప్రస్తుతం సర్వే చేస్తే 1-20 గుంటల భూమి ఉన్నట్టు తెలిసింది. 20 గుంటల భూమి తక్కువగా ఉందని విశ్వసనీయ సమాచారం అయినా 1-20 గుంటల భూమిలో 12 గుంటలలో మాత్రమే స్రుతం ఉన్న ఆసుపత్రి ఉంది. ఇంకా ఎకరాం ఎనిమిది గుంటలు భూమి మిగులుగా ఉంది. ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా పశువుల వైద్యశాల ఉంది. అప్పట్లో పశువుల దవాఖానకు 1 ఎకరాం భూమిని కేటాయించగా ఆ ఎకరం భమ్రిలో పశు వైద్యశాల ఉండగా కొత్త భవనానికి నిధులుల లేక పాత భవనంలో వారు సేవలందిస్తున్నారు. పూర్తిస్థాయిలో సర్వే చేసి ఎంత మిగులు భూమి ఉందో చూసి ఎయిమ్స్ వారు అడుగుతున్నా 20 గుంటల భూమిని కేటాయిస్తే ఎయిమ్స్ సేవలతో పాటు పశువుల దవాఖానకు ఉన్న ఎకరం స్థలంలో 10 గంటల భూమిని బస్ స్టాప్ కేటాయించి ఇంకా 10 గుంటలలో భూమిలో పశువులు దవాఖానకు ఏర్పాటు చేసి ఇంకా 20 గుంటలలో ఎయిమ్స్ ఆసుపత్రి అనుకుంటున్న 24 గంటల 20 పడకల ఆసుపత్రి నిర్మిస్తే పూర్తిస్థాయిలో మండల ప్రజలకు వైద్య సేవలు అందుతాయని మండల ప్రజలు అంటున్నారు. యదాద్రి జిల్లా డిఎంహెచ్ఓతో మాట్లాడితే ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త భవనాలు మంజూరు చేస్తే మాకు స్థలం లేకుండా పోతుందని సిఫార్సు చేసినట్లు సమాచారం. బొమ్మలరామారం మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రంలో భూమిలేక పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడానికి ఎయిమ్స్ ఆసుపత్రి వారు చొరవ చూపిస్తున్న స్థలం లేక దూరమయ్యే దుస్థితి నెలకొంటుంది. ఒకవేళ 24 గంటల వైద్యం అందితే కీసర ఔటర్ రింగ్ రోడ్డు నుండి అటుగా యాదాద్రిపై వెళ్లే వారికి తోపాటు మన మండలంలో ఉన్న 34 గ్రామపంచాయతీతో పాటు పక్కనే ఉన్న మండలాలకు కూడా వైద్య సేవలు నిత్యం అంతుతాయి. ఇది దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే, మండల నాయకులు పార్టీలకు అతీతంగా పూర్తిస్థాయిలో దీనిపై చర్చ చేసి ఎయిమ్స్ వారికి స్థలం కేటాయించే విధంగా వేగవంతం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఎంతైనా ఉంది.

# కన్నుల పండుగగా బోనాల మహోత్సవ వేడుకలు

చౌటుప్పల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో వలిగొండ రోడ్డులోని కళ్లెం పెంటారెడ్డి కాలనీలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ ప్రథమ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీ మహిషాసురమర్దిని దేవీగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. అంతకు ముందు కాలనీలో మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకల్లో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-రజిత, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-నాగలక్ష్మీ, కాలనీ వాసులు బత్తుల విప్లవ్‌కుమార్-వాణి, బొక్క యాదిరెడ్డి-రామనర్సమ్మ, వెలిగ రాజిరెడ్డి-మమత, యాస లింగారెడ్డి- బాలమణి, బొంగు గోపాల్-సునిత, ఐలేని మహిపాల్‌రెడ్డి-కళ్యాణి, అంబటి శ్రీనివాస్-రేణుకతో పాటు దర్శనపు యాదయ్య, అవిశెట్టి లింగస్వామి, బొక్క విక్రమ్‌రెడ్డి, నున్న ప్రసాద్, బొంగు వెంకటేశం ఉత్సవ



కమిటీ ప్రతినిధులు సింగిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి, యాస శివకుమార్‌రెడ్డి, యాస మణిదీప్‌రెడ్డి, వెల్ల వరుణ్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీవల్లిరెడ్డి, వెలిగ సామ్య, స్నేహలత తదితరులున్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రామీణ పేదలకు ప్రభుత్వ విద్య

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



జుగ్రామీణ స్థాయిలో సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అదే పట్టుదలతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడుకు రూ.100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రత్యేక శ్రద్ధ, పట్టుదలతో మునుగోడుకు కేజీ నుంచి ఉన్నత విద్య వరకు ఒకే వద్ద అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

## కొనసాగుతున్న దేవి నవరాత్రోత్సవాలు

బీబీనగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 9వ రోజు రాయరావుపేట గ్రామంలో దుర్గామాతను మండల రైతు సమన్వయక మకిటీ అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో బిఆర్ఎస్ మండల నాయకులు బుర్ర రమేష్ తదితరులున్నారు.

## శ్రీ భావనారుషి కళానికేతన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

చౌటుప్పల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త




శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ భావనారుషి కళానికేతన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ దుర్గాదేవి అమ్మవారి సంకీర్తనలు, దసరా ప్రాశస్త్య గీతాలు గానం చేస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. గత 35 సం.రాలుగా ఆధ్యాత్మిక పరిమళాలను పరివ్యాప్తం చేస్తూ నగర సంకీర్తన చేస్తున్నారు. కార్యక్రమంలో గోశిక పురుషోత్తం, గోశిక రవి, గుర్రం నర్సింహా, కోణం శ్రీనివాస్, గోశిక ధనుంజయ్య, కందగట్ల ఆనంద్, గంజి రామచంద్రం, గోశిక అంజయ్య, కర్నాటి శ్రీశైలం, బావణారుషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు శ్రీరాములు, పోలోజు రాజుచారి, పోలోజు వెంకటాచారి, దోర్నాల శంకరయ్య, హరికుమార్ తదితరులున్నారు.

## ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం కోసం ఉత్తర్వులు జారీ

బీబీనగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆసక్తి ఉన్న వారు ఈ రోజు నుంచి 20 రోజుల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఇంచార్జీ కార్యనిర్వాహణ అధికారి జి.నరేందర్‌రెడ్డి ఒక ప్రటనలో తెలిపారు.

## పీఈటీగా ఎంపికైన పాల సంధ్యాభావని


కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వినాయక నగర్‌కు చెందిన పురోహితులు పాల గణపతిశర్మ రమాదేవి దంపతుల కుమార్తె పాల సంధ్యాభావని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులంలో పీఈటీ ఉద్యోగానికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యాభావని మాట్లాడుతూ 2017లో బీసీ గురుకుల పీఈటీ పరీక్ష రాయగా కోర్టులో కేసు ఉండి ఫలితాలు వెల్లడ కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి కోర్టు కేసును పరిష్కరింపజేసి, ఫలితాలు ప్రకటించి ఈనెల 6వ తేదీన తమకు ఉద్యోగ నియామక పత్రాలు హైదరాబాద్‌లో ఇచ్చారని అన్నారు. తన భర్త దేరం జయప్రకాష్‌శర్మ ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో తాను ఉద్యోగం సాధించానని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం పొందేటట్లు తీర్చిదిద్దుతానని అన్నారు. గృహిణిగా ఉండి పిల్లల ఆలన, పాలన చూసుకుంటూ మరోపక్క చదువుపై శ్రద్ధచూపి ఉద్యోగం సాధించడంతో వినాయనగర్ కాలనీలోవాసులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

బీబీనగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సువర్ణ గృహ ప్రాజెక్టు వారి సహకారంతో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. వేడుకల్లో మాజీ ఎంపిటిసి గోళి పింగల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఓవల్దాస్ వీరేశం, మంగ అశోక్, కాసుల సత్యనారాయణ, వెంకటేశం, అమృతం శివకుమార్, దేవరుప్పల రాధాకిషన్, నాంపల్లి ముత్యాలు, కంకణాల లింగారెడ్డి, కుమార్, నరహరి, సంజీవ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## ఎక్సైజ్ విస్తృత దాడులు, ఆరుగురు అరెస్ట్

- 230 కిలోల బెల్లం, 50 లీటర్ల నాటుసారా, 20 కిలోల పటిక స్వాధీనం
- 6 ద్విచక్ర వాహనాలు సీజ్





హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ ॥ ప్రభాతవార్త హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ సిఐ జిన్న నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాడుల్లో భాగంగా చింతల పాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన ధరావత్ చంటి తన ద్విచక్ర వాహనంపై సుమారు 80 కిలోల బెల్లం, 10 కిలోల పటిక తరలిస్తుండగా రామాపురం వద్ద పట్టుకొని అరెస్ట్ చేశామన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన గుగులోతు గోపి తన ద్విచక్ర వాహనంపై 100 కిలోల బెల్లం, 10 కిలోల పటికను తరలిస్తుండగా గుడిమల్కాపురం వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మఠంపల్లి మండలం పాతదొనబండతండాకు చెందిన బాణోతు పీకా తన ద్విచక్ర వాహనంపై 8 లీటర్ల సారా తరలిస్తుండగా తుమ్మలతండా వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే చింతలపాలెం మండలం నక్కగూడెం తండకు చెందిన రూపావత్ వెంకటేష్ తన ద్విచక్ర వాహనంపై 14 లీటర్ల సారాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. గరిడేపల్లి మండలం శీత్లాతండకు చెందిన గుగులోతు శ్రీను తన ద్విచక్ర వాహనంపై 10 లీటర్ల సారా తరలిస్తుండగా కల్మల్‌చెరువు వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు దివ్య, జగన్, వెన్నెల, సిబ్బంది రుక్మారెడ్డి, ధనుంజయ్, జయరాజ్, నవీన్, నాగమణి, రవి, బాలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైల్వేస్టేషన్‌లో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు జిఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపారు. మృతుని వయసు సుమారు 55 నుండి 60 ఏళ్ల మధ్య ఉండగా, తెల్లటి ఖద్దరు చొక్కా ధరించి ఉన్నాడు. ఆచూకీ తెలిసిన వారు నల్లగొండ రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



మద్దిరాల, అక్టోబర్ ॥ ప్రభాతవార్త: విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మద్దిరాల మండలంలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధిత రైతు పుష్పాల నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజులాగే గేదెను మేతకు తోలుకొని వెళ్లి తన పొలంలో మేపుతున్నాడు. గేదె మేత మేస్తున్న క్రమంలో కరెంటు తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. సుమారు గేదె విలువ 70వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాలో 332 మంది ఉపాధ్యాయుల ఎంపిక

-మెరిట్ ప్రకారం పోస్టింగులు

-ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువగా భర్తీ కానున్న పోస్టులు

**నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** 2024 డీఎస్సీలో ఎంపికైన కొత్త ఉపాధ్యాయుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తియింది. అపాయింట్మెంట్ ఆర్డర్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తీసుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయంలో అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేసి అధికారులకు అందజేశారు. జిల్లాలో 332 మంది కొత్త ఉపాధ్యాయులు దసరా పండుగ అనంతరం విధుల్లో చేరనున్నారు. జిల్లాలో 386 పోస్టులు ఖాళీగా ఉండగా 332 పోస్టులు భర్తీ చేశారు. వీటిల్లో 83 స్కూల్ అసిస్టెంట్లు, 22 లాంగ్వేజ్ పండిట్స్, 5 పీఈటీ, 222 ఎస్జిటి పోస్టులు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా 48 స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎస్జిటి స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులకు సంబంధించి ఫలితాలు కోర్టు కేసులతో ప్రకటించలేదు. కాలా కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగులు ఆన్లైన్ వెబ్ ఆప్షన్, లేకపోతే ఆఫ్ లైన్ కౌన్సిలింగ్ ద్వారా ఇస్తారనేది విద్యాశాఖ అధికారులు ప్రకటించలేదు. మెరిట్ ప్రాతిపదికన పోస్టులు ఇవ్వనున్నారు. గత జూలై, ఆగస్టు మాసాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించారు. ఎక్కువ శాతం ఎస్జిటి పోస్టులు జిల్లాలో ఖాళీగా ఉన్నాయి. ఎక్కువ పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మరో ఉపాధ్యాయుని నియమించే అవకాశాలు ఉన్నాయి. ఉన్నత పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయల కొరత తీరనుంది. 83 మంది స్కూల్ అసిస్టెంట్లు ఎంపిక కావడంతో జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఆయా సబ్జెక్టులకు సంబంధించి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు దసరా తర్వాత విధుల్లో చేరనున్నారు. ఏది ఏమైనాప్పటికీ డీఎస్సీ నియామకాలు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టడంతో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యల తీరడంతో పాటు మరింత బలోపేతం కానున్నాయి. విద్యార్థులకు కూడా ప్రయోజనం కలుగుతుంది.

## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

కోదాడ ప్రభాతవార్త:

క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ డెలిగేట్ సిహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో కోదాడకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. కాగా టోర్నమెంట్లో ప్రథమ బహుమతి కోదాడ జట్టు ద్వితీయ బహుమతి హుజూర్నగర్ తృతీయ బహుమతి ముత్తుగూడెం చతుర్ధ బహుమతి నడిగూడెం జట్లు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పంది తిరపయ్య, వాలీబాల్ జాతీయ క్రీడాకారులు పంది కళ్యాణ్, నరసింహ రావు, చిన్న, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, టోర్నమెంట్ దాతలు, షేక్ ఆదామ్, బాబా శ్రీనివాస్, న్యాయవాది గంధం కోదండపాణి, క్రీడాకారులు జూలూరి భద్రం, టోర్నమెంట్ నిర్వహకులు వ్యాయామ ఉపాధ్యాయులు గంధం రంగారావు, ప్రకాష్, కొండలు తదితరులు పాల్గొన్నారు.



## రతన్ టాటాకు ఘన నివాళి

కోదాడ ప్రభాతవార్త:

అనంతగిరి మండల పరిధిలోని వాయిల సీంగారం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భరతజాతి గర్వించదగ్గ వ్యక్తి రతన్ టాటా అని ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్కు వరకు ప్రముఖమైన వస్తు తయారీలో నాణ్యమైన వస్తువులను సమాజానికి అందించిన ఘనత టాటాకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ ద్వారమైన కోదాడ నియోజకవర్గంలో రతన్ టాటా విగ్రహా ఏర్పాటు కావాల్సిన ఖర్చులను తాను భరిస్తానని, విగ్రహా ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి శాసనసభ్యురాలు పద్మావతి సహాయ సహకారాలు అందించి విగ్రహా ఏర్పాటు కావలసిన స్థలాన్ని కేటాయించాలని విగ్రహా ఏర్పాటుకు స్థానిక నాయకులంతా సమన్వయంతో కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, పగిడి రామారావు, బొర్రా నవీన్, చుండూరు కృష్ణారావు, గద్ద రఘుపతి, అల్లు నాగేశ్వరరావు, జంగిలి వెంకటేశ్వర్లు, చుండూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## డీఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

మునగాల ప్రభాతవార్త:



మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను(రిజిస్టరు) తనిఖీ చేసి విధులకు హాజరు కానటువంటి సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. వివిధ రకాల రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన చికిత్సలను అందించాలని, సాధారణ కాన్పులను ప్రోత్సహించి అవగాహణ కల్పించాలని ఆరోగ్య సిబ్బంది ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. చికిత్స పొందుతున్న అటువంటి వారి గురించి అడిగి తెలుసుకున్నారు. చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను సక్రమంగా నిర్వహించవలసిందిగా సూచించారు. క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని సూచించారు.

## ముగిసిన దేవి శరన్నవరాత్రి వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:

గత తొమ్మిదిరోజులుగా వివిధ అవతారాలతో అలరిస్తూ భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారి శరన్నవరాత్రి వేడుకలు శుక్రవారంలో ముగిసాయి పట్టణంలోని కోదండ రామాలయంలో వేంచేసియునన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో వేంచేసియున్న సరస్వతిదేవి ఆలయంలో నయా నగర్లో భవానీ నగర్లో శ్రీమన్నారాయణ కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాల వద్ద గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అభిషేకాలు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. చివరి రోజైన శుక్రవారం మహిళా భక్తులు భారీ సంఖ్యలో హాజరై కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. చివరి రోజు అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాలలో అన్ని మండపాల వద్ద భక్తులకు కమిటీల నిర్వహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు యెర్నేని వెంకటరత్నం బాబు, ఎర్నేని కుసుమలు పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.






## జాతీయ తపాలా వారోత్సవాలు

నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:



మండల కేంద్రమైన నడిగూడెం పోస్టాఫీసులో శుక్రవారం జాతీయ తపాలా వార్సోవాలను నిర్వహించారు. వ్యక్తియ స్వశక్తికరణ్ దివస్ పాటించారు. ఈ సందర్భంగా డార్క్చౌపల్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఆద్వర్యంలో అందజేస్తున్న పథకాలు, సేవలు, చిన్నమొత్తాల పథకాలు, ఖాతాల ఓపెనింగ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్టుమాస్టర్ భానుశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అహ్మద్షరీఫ్, దున్న వీరభాబు, శరత్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సమస్యల పరిష్కారానికి పోరాటం

నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:



పేదల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధనకు ఉద్యమించే పార్టీ సీపీయం అని, ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించినట్లు సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురం గ్రామంలో జరిగిన గ్రామశాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా చేసిన ఘనత సీపీయంకు దక్కుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాలను, కార్మిక చట్టాలను వెనక్కు తీసుకునేలా చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నూతన గ్రామశాఖ కార్యదర్శిగా అనీఫ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ముత్యాలు, వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, మల్లెల వెంకన్న, జాన్బాబు, సైదాహుస్సేన్, వెంకటాచారి, ఖసీంసాహిబ్, ఉపేంద్రచారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ముందు రైతుల నిరసన

నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరా జరగకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు శుక్రవారం విద్యుత్ సబ్స్టేషన్ ముందు నిరసన తెలిపారు. సిరిపురం నుంచి నడిగూడెం గిల్లేరుకుంట లైన్ దాక ఐదు రోజులుగా నీటి సరఫరా జరగడం లేదని, దీంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లైన్లో సమస్య ఏర్పడడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో చేతికి వచ్చే పంట ఎండిపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్నలింగయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్రెడ్డి, నరేష్, నర్సింహారెడ్డి, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## వేముల శ్రీకాంత్ మిత్రుల రక్తదానం

*డిండి,అక్టోబర్ 11,ప్రభాతవార్త*



మండలంలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ ఇటీవల మధ్యకాలంలోనే మరణించిన విషయం విదితమే. తస్నేహితుడిని స్మరించుకుంటూ స్నేహితులంతా కలిసి తవక్లాపూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి ఎస్ఎల్ఎమ్ఎస్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సెంటర్  డాక్టర్ వేణు పర్యవేక్షణలో 65 మంది స్నేహితులు 13 లీటర్ల రక్తదానం చేశారు.శ్రీకాంత్ మా నుండి దూరమైన మేము అతనిని మర్చిపోలేమన్నారు. తదనంతరం తన స్నేహితుని కుటుంబానికి ధైర్యం చెప్తూ మీకు మేము ఎల్లవేళలా అండగా ఉంటామని వారన్నారు. ఈకార్య క్రమంలో  రాజు,నూనె అంజి,ఎమ్డి శమీద్, ఎమ్డి బాబర్,రమేష్, గణేష్, రమేష్, అరవింద్, వంశీ, వేంకటేశ్వర్ రావ్ పావని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత అమ్మవారి ఉత్సవాలు

*నిడమనూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:*




నిడమనూరు మండల కేంద్రంలో శ్రీకనకదుర్గామాత ఉత్సవాలను భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు  దుర్గామాత వద్ద రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి బతుకమ్మ పాటలు, కోలాటాలతో అమ్మవారి వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను అందంగా అలంకరించిన వారికి లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో బహుమతులు అందజేశారు. వీరిలో ప్రథమ బహుమతి పొట్టబత్తుల సువర్ణ, ద్వితీయ బహుమతి కోమటి సువర్ణ, తృతీయ బహుమతి పంతులు సంధ్యలు గెలుపొందారు. కార్యక్రమంలో సింగిరికొండ కిషన్, మెరుగు మధు, అశోక్, సాయిబాబా, నర్సింగ్, కట్టా పద్మ, జ్యోతి, రవి, తుకారం సాయి, కోటిరెడ్డి, మహిళలు తదితరులు ఉన్నారు.




## త్రిఫ్ట్ స్కీం డబ్బుల అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 11 పభాతవార్త*

చౌటుప్పల్ పట్టణానికి చెందిన చేనేత కార్మికులకు చేనేత చేయూత పథకం కింద పొదుపు చేసుకున్న డబ్బులను శుక్రవారం ఎన్‌డిసిసి బ్యాంకులో చేనేత కార్మికులకు సిసి బ్యాంకు మేనేజర్ జె.శ్రీలత చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు కర్నాటి జనార్ధన్, కందగట్ల కిషన్, సుంకి రవికుమార్, అందె నర్సింహా, బాల్యం అనిల్ తదితరులున్నారు.



## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:*



దుర్గామాత ఆశీస్సులు సకల జనులందరిపై ఉండాలని కోరుకున్నట్లు మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి దంపతులు అన్నారు. దేవి నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో 9వ రోజు మహిశాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవిని ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం నరేష్, మాడ్గుల యాదగిరి, అందుగుల వెంకటేష్, రమేష్ నాయక్, తోటపల్లి కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం

*నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీశిరిడి సాయిబాబా మందిరం వద్ద నిర్వహిస్తున్న దేవీనవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాదేవి మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. అన్నదానానికి ముందు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజల్లో పాల్గొని దుర్గాదేవి కృపకు పాత్రులయ్యారు. అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు



పాల్గొన్నారు. మండలంలోని నారాయణపురం, రామాపురం, తదితర గ్రామాల్లో కూడా అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. నడిగూడెంలో జైమాత గ్రూప్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు మేకల వీరయ్య, వినయ్, సందీప్, వంశీ, మోషిన్, బీర్జా, తరుణ్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

*నడిగూడెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:*



నడిగూడెంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు జిల్లాల స్థాయిక్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. మొదటి బహుమతి రూ.30,016 కృష్ణానగర్, రెండవ బహుమతి రూ.20,116 కోరట్ల గూడెం, మూడో బహుమతి రూ.15,116 తాడువాయి టీం గెలుపొందాయని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ తెలిపారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మండల కార్యదర్శి వేపూరి సుధీర్, పీఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, బీసీ సంఘం డివిజన్ ప్రెసిడెంట్ కాసాని శివలింగం, రామాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయరామరావు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన సీఐ

*నడిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని సీఐ అన్నారు. క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని, శారీరక ధారుడ్యం పెంపొందుతుందని అన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున క్రీడల్లో రాణించి మండలానికి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా అతిధులను



శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్‌కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ పుట్టా రమేష్, నాయకులు పందిరి వెంకట్‌రెడ్డి, సుధీర్, పల్లపు శ్రీను, నాగేశ్వరరావు, శివలింగం, శివకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీధర్, నాగరాజు, సతీష్, క్రీడల నిర్వాహకులు కరుణాకర్, వీరేశం, సాయి, సందీప్, హరీష్, శ్రీకాంత్, మల్లికార్జున్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి జాతర

*మునగాల ప్రభాతవార్త:*



కనకదుర్గ అమ్మవారి జాతర కార్యక్రమాన్ని మునగాల మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభ బండ్లు ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ పూజలు అందు కున్నారు. అనంతరం దేవాల యానికి చేరుకోవడం గ్రామంలో సందడి వాతావరణంలో కనక దుర్గమ్మ జాతర వేడుకలు నిర్వహించారు. దసరా పండుగకు ముందు రోజు కావడంతో పుట్టింటికి వచ్చిన ఆడపడుచులతో ఒక్కసారిగా గ్రామం కలకల్లాడిపోయింది. ఇండ్లకు వచ్చిన బంధుమిత్రులతో వనభోజన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి ఆనందోత్సవం మధ్య పిల్లలు పెద్దలు సరదాగా గడపడం జరిగింది.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



దేవి శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జమ్మిచెట్టు వద్ద కొలువుదీరిన అమ్మవారి మండపంలో గ్రామానికి చెందిన చిరుమర్తి గోపాల్ గౌరమ్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దసరా రోజు జెమ్మి చెట్టుకు పూజిస్తాం కానీ ఆ జమ్మిచెట్టు వద్దే  కొలువున్న అమ్మవారి వద్ద పూజలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో ఉత్సవాల నిర్వహణ కమిటి సభ్యులు, భవానీ మాలాధరులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు, అన్నదానం



**నార్కట్‌పల్లి, అక్టోబర్ ॥ ప్రభాతవార్త** పట్టణ కేంద్రంలోని దసరాగుడి వద్ద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్య క్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మండల నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త




ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందించారు.కార్యక్రమంలో మిడిదొడ్డి సోమ నర్సయ్య, మిడిదొడ్డి శంకరయ్య, మిడిదొడ్డి నర్సింహ్మ, శివ శంకర్, అక్కెనపల్లి అంజి, మిడిదొడ్డి కిరణ్ తేజు, బాలాజి, శిరబోయిన రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహిస్తున్నారు.పట్టణకేంద్రంలోని 13 వార్డులో ఏర్పాటు చేయబడిన అమ్మవారి మండపంలో శుక్రవారం అమ్మవారి సన్నిధిలో ఘనంగా పూజలే నిర్వహించారు.పూజా కార్యక్రమాలలో భాగంగా భవానీ మాలాధరులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.అమ్మవారి సన్నిధిలో మంగళహారతులు, కీర్తనలు, గీతాలను మహిళలు ఆలపించి తమ భక్తిని చాటుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న భక్తులను కమిటి సభ్యులు సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు, భక్తులు, స్థానికులు, భవానిఈ మాలాధరులు పాల్గొన్నారు.

## మహాచండి యాగం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పట్టణంలోని సమ్మక్క సారక్క దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారి సన్నిధిలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహాచండి యాగాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు.వమిషాపుర మర్ధినీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవాచనం, అమ్మవారి అభిషేకములు, చండి హోమములను ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్ స్వామి, గూర్జ రామచంద్రం అండాలు, బుజ్జి , క్రాంతి, బండారు గణేష్, అరవిందు,దినేష్ చారి, గుజ్జ రాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై లారీ దగ్ధం





రహదారిపై గంటల తరబడి నిలిచిపోయిన వాహనాలు

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి (చిట్యాల)

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులోని జాతీయ రహదారిపై లోడుతో వెళ్తున్న సిమెంట్ లారీ ప్రమాదవశాత్తు జాతీయ రహదారిపై గల కల్వర్టును ఢీకొట్టి పల్టీ కొట్టడంతో డీజిల్ ట్యాంకుకు మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి వైపు నుండి చిట్యాల మీదుగా హైదరాబాద్ వైపుకు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ శుక్రవారం ఉదయం చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారిపై రైల్వే స్టేషన్‌కు వెళ్లే సర్కిల్ రోడ్డులోని కల్వర్టును ఢీకొట్టింది. దీంతో లారీ డీజిల్ ట్యాంకర్ కల్వర్టును ఢీకొట్టడంతో పగిలిపోయి ఒకసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. కాగా సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ దగ్ధమైన ప్రమాద సంఘటనకు సమీపంలోనే గురువారం రాత్రి ఇసుక లోడుతో వెళ్తున్న మరో లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పల్టీ కొట్టింది. దీంతో ఈ పల్టీ కొట్టిన ఇసుక లోడు లారీ జాతీయ రహదారి ప్రక్కనే పడి ఉండడంతో ఈ లారీని తప్పించబోయి సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి ప్రమాదానికి గురై దగ్ధమైనట్లు తెలుస్తోంది. కాగా ఈ వేర్వేరు ఘటనలో లారీల చోదకులు వెంటనే లారీల నుండి దిగిపోవడంతో ప్రాణపాయస్థితి నుండి బయటపడ్డారు.



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

జాతీయ రహదారిపై లారీ పల్టీ కొట్టి దగ్ధమైన ఓ లారీ జాతీయ నిలిచిపోవడంతో రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అంతేకాకుండా దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్లే వాహనాల సంఖ్య పెరిగిపోవడంతో కొద్దిసేపు వాహనాలు కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో వాహనాలను ఒకవైపు నుండి మళ్లించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో వాహనాలు పూర్తిగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి నల్గొండలో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాన్వాయ్ కూడా ట్రాఫిక్‌లో నిలిచిపోయింది. దీంతో పోలీసులు వెంటనే వాహనాలను ఒకవైపుకే పంపించడంతో కొన్ని వాహనాలు ముందుకు సాగాయి. మధ్యాహ్నం వరకు ట్రాఫిక్ ఇబ్బందులను వాహనదారులు ఎదుర్కొన్నారు. జాతీయ రహదారిపై పడిపోయిన లారీలను పోలీసులు జెసిబిల సహాయంతో పక్కకు తొలగించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ నుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో వెళ్తున్న సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను రహదారిపై ట్రాఫిక్‌ను సుమారుగా ఇరవై నిమిషాల పాటు నిలిపివేశారు. దీంతో రహదారిపై మరింత ట్రాఫిక్ నిలిచిపోయింది. అంతేకాకుండా రహదారిపై ట్రాఫిక్ పెరిగిపోవడంతో పలు వాహనాలు కదిలే సమయంలో ఒకదానితో మరొకటి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మాతో పాటు నల్గొండ సిఐ రాజు, పలువురు ఎస్ఐలు పోలీసులు చిట్యాలకు చేరుకోని రహదారిపై నిలిచిన ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించారు. అనంతరం నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి చిట్యాలకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. కాగా జరిగిన సంఘటనపై ఏలాంటి ఫిర్యాదులు రాలేదని కేసులు నమోదు చేయలేదని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన అశోక్ స్వామి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పట్టణ కేంద్రానికి చెందిన భవాని మాలాధరులు , శివసత్తులు అశోక్ స్వామి మేళతాళాలతో వివిధ విన్యాసాలతో నాట్యం చేస్తూ అమ్మవారికి పెద్ద బోనం సమర్పించారు.అమ్మవారి అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.అమ్మవారికి బోనం సమర్పించినందుకు కమిటి సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు దోసపాటి ప్రసాద్, చల్లా వాసుదేవ్,దోసపాటి రఘు, అమరవాది రాములు, మట్టిపల్లి శ్రీను, మట్టిపల్లి రాజు, ప్రజ్ఞాపురం రాములు, రాచకొండ నర్సింహ్మాచారి, దాచపల్లి రవి, రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, భక్తులు,భవానీ మాలాధరులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితీ సిబ్బందికి గాజుల పంపిణీ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సౌభాగ్యానికి చిహ్నంగా భావించే గాజులను పండుగ పూజట అందించి అమ్మవారి చల్లని కృప అందరికీ అందాలని కోరుకున్నారు పట్టణానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులు.దసరా కానుకగా నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ మహిళా కార్మికులకు శుక్రవారం గాజులను అందించి అందరికీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు.పండుగపూట తమకు గాజులను అందించినందుకు కార్మికులు వారి కుటుంబ సభ్యులకు కృత్షతలు తెలిపి సంతోషించారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామ శివారులోని కందోని చెరువు ఇటీవల పిలాయిపల్లి కాల్వ ద్వారా వస్తున్న నీటితో నిండి అలుగుపోస్తుంది. గత నలభై ఏళ్ళలో మొదటిసారిగా బొంగోనిచెర్వు వెలిమినేడు గ్రామానికి చెందిన రైతులు హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి కందోని చెరువు వద్ద శుక్రవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మెల్యే వీరేశం సహకారంతో పిలాయిపల్లి కాల్వకు మరమ్మత్తులు చేయించటంతో చెరువులు, కుంటలు నిండి అలుగు పోస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందాటి మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, సింగిల్ ల్విండో మాజీ ఛైర్మన్ పిశాటి భీష్మా రెడ్డి, రామాలయ గుడి ఛైర్మన్ సామిడి సాయికృష్ణ రెడ్డి, రైతులు తీగల శ్రీధర్ రెడ్డి, సామిడి బాల్ రెడ్డి, రావుల సత్తిరెడ్డి, సురుగూరు యాదిరెడ్డి, సామిడి నర్సిరెడ్డి, సామ జంగారెడ్డి, సామిడి మహేందర్ రెడ్డి, మల్లెబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు ఉత్తమ నైపుణ్య ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు కె.రాఫెల్, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన వట్టిమర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. గ్రామానికి చెందిన నర్రా వేణు గోపాల్‌రెడ్డి, (చెన్నై సూపర్ కింగ్స్) జట్టుపై మేడి రమేష్ (రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు) జట్టు ఘన విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. విజేత జట్టుకు వారు పూర్వ విద్యార్థులతో కలిసి బహుమతలులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్రా కిషోర్ రెడ్డి, బూరుగు సైదులు, అంతటి మహేష్, సాగర్ల నరేష్, జాల సత్యనారాయణ, చింతపల్లి వెంకన్న, మేడి హరికృష్ణ, నర్రా బిక్షం రెడ్డి, మేడి శ్రీను, వీరస్వామి, దూదిగామ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందుకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడుపుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవార ం ఇటీవలి డిఎస్సీ 2024 నియామకాలలో మండలంనుండి ఉపాధ్యాయులుగా నియామక పత్రాలను అందుకున్న వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు సోమనబోయిన నరేష్, వేణులు ఆయనను కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపగా ఆయన వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.ముమ్మందు రాష్ట్ర ప్రజలకు మరింత అభివృద్ధిని చూస్తారని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి సర్పంచ్‌లు గోసుల భద్రాచలం, దామెర ఉదయ్ కుమార్, నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి, సోమనబోయిన లక్ష్మణ్, విశ్వనాధుల గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును తొందరగా పూర్తి చేసి జిల్లాలోని చాలా గ్రామాలకు సాగునీరు, త్రాగునీరుఅందించాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ప్రాజెక్టు పనులలో కుంభకోణం ఆరోపణలు వస్తున్నాయని అటువంటివి జరుగకుండా ప్రభుత్వం చొరవ తీసుకుని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఆ పార్టీ 14వ శాఖ వమాసభ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది ప్రజల అభివృద్ధి చూసేది కమ్యునిస్టులేనని ఆయన అన్నారు.నిర్మాణం పూర్తి చేసుకున్న ఖాళీగా ఉన్న డబల్ బెడ్‌రూం ఇళ్ళను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా సోమనబోయిన నరసింహా, మండల కమిటి సభ్యులుగా సోమనబోయిన సైదులు, దామర నరసింహా, బొడ్డుపల్లి శ్రీను, సైదులు, లింగస్వామి, నరసింహా పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ నూతన ఛైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చెవుగోని రజిత శ్రీనివాస్

**నకిరేకల్ 11 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఛైర్మెన్‌గా ఎన్నికైన చెవుగోని రజితకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నా వంతు సహకారం ఉంటుందని ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వంకి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్, భిక్షంరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల ప్రాణాలకు అభయం కాటమయ్య రక్షణ కవచం

**నకిరేకల్ 11 ప్రభాతవార్త**



కల్లుగీత కార్మిక ప్రాణాలకు అభయం, కాటమయ్య రక్షణ కవచం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నాడు నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి గౌడ కులస్తులకు రక్షణ కవచం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గీత కార్మికులను ప్రమాదం నుంచి రక్షించాలని ఈ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మన నియోజకవర్గంలో మొదటి విడత 208 మందికి కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక గీత కార్మికుడికి ఈ కిట్లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, ఎక్సైజ్ సూపిరిండెంట్, ఎక్సైజ్ సిఐ మల్లయ్య, గౌడ కులస్తులు, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నాటకాలను ప్రజలు మరువకుండా

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



రోజురోజుకు మరుగున పడుతున్న కళలను ప్రోత్సహించి ప్రజలకు చేరువ చేసేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఆదరించడం, కళలను ప్రజలకు చేరువ చేసేందుకు తాము భాగసప్వాములవున్నందుకు సంతోషంగా ఉందని భాగవత కమిటీ అధ్యక్షులు కొండ్రాతి సైదులు అన్నారు.బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా నక్కలపల్లి గ్రామంలో అంభకాసుర నాటకాన్ని ప్రదర్శించి ప్రజల మన్నలను పొందారు.పూర్వపు చరిత్రను ప్రజలకు తెలిసే విధంగా భాగవతాన్ని ఆడి అలరించడం సంతోషంగా ఉందని అన్నారు.నాటకంలో శివుని పాత్రలో ఊగ్గే వెంకన్న, పార్వతిగా భాషపాక రవికుమార్, అంభకాసురినిగా శ్రీపతి సైదులు, భ్రహ్మగా శ్రీపతి యాదయ్య, విష్ణువుగా వెంకటేష్, నారదునిగా రాములు, భిక్షమయ్య తదితరులు వివిధ పాత్రల్లో నటించి అందరినీ అలరించారు.

## మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించిన కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మన్యం శ్రీను గుండెపోటుతో అకాల మరణం చెందారు.గ్రామ మాజి సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే ఆయన మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలిపుతూ తక్షణ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయల అందించారు.భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు.



## శ్రీ విజయదుర్గ ఆలయంలో లోక రక్షక చండీ సప్తశతి హోమం

**- మహిషాసురమర్దినిగా అమ్మవారు**

*నేరేడుచర్ల అక్టోబర్ 11 ప్రభాతవార్త*





దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం అమ్మవారిని శ్రీమహిషాసురమర్దిని దేవిగా అలంకరించి లోక రక్షక చండీ సప్తశతి హోమం నిర్వహించారు. సప్తశతిని ప్రసన్నం చేసుకోవడానికి, గ్రహాల అనుకూలతకు, భయ బీతలను పోవడానికి, శత్రు సంహారానికి, శత్రువులపై విజయం సాధించడానికి నిర్వహించే చండీ సప్తపది హోమాన్ని ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో 700 మంత్రాలతో కూడిన సప్తశతిని పారాయణం చేసి చండీ హోమాన్ని నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్మించిన హోమ గుండాల చుట్టూ భక్తులు కూర్చుని హోమాలు చేయడంతో ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. శ్రీమహిషాసురమర్దిని అలంకరణలో ఉన్న అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ హోమంలో ఎస్ఐ రవీందర్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కె.సూరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, కొణతం రామిరెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, నారపురాజు రాము తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 14న బుద్ధవనంలో ధమ్మవిజయం వేడుకలు

*నాగార్జునసాగర్ 11 ప్రభాతవార్త*



బుద్ధుని ధమ్మం పట్ల ఆకర్షితుడైన సామ్రాట్ అశోకుడు, ఇకపై దిగ్విజయం స్థానంలో ధమ్మ విజయం చేకూరేలా తాను కృషి చేస్తానని శాసనాల ద్వారా ప్రకటించిన సందర్భానికి గుర్తుగా అక్టోబర్ 14వ తేది ఉదయం 10 గంటలకు బుద్ధవనం సమావేశ మందిరంలో ధమ్మ విజయం వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు బుద్ధవనం ప్రత్యేకాధికారి ఎస్.ప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహాబోధిబుద్ధ విహార్, మైసూరు బైలకుప్పెలోని సెరా బౌద్ధవిహారం నుంచి వచ్చే బౌద్ధాచార్యుల సమక్షంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందురూ జయవీర్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారని ఆయన చెప్పారు. మోక్షనంద బుద్ధవిహార (మోర్తాడ్) అధ్యక్షులు, పూజ్య ధమ్మరఖిత ధమ్మ విజయం దినోత్సవంపై లతారాజా ఫౌండేషన్ సలహాదారు, పిఎసిఎస్ మూర్తి ధమ్మ దీక్ష దినోత్సవంపై ప్రసంగిస్తారని ఈ వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని కార్యక్రమం మధ్యాహ్నం 1.00 గంటలకు ముగుస్తుందని ప్రకాష్‌రెడ్డి చెప్పారు.

## సమాజ ఐక్యత దేశ రక్షణే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**- నల్లగొండ విభాగ్ శారీరక్ ప్రముఖ్ బేతి కన్నయ్య**

**- దేశీయ భావం పెంపొందించిన పదసంచాలక్**

*నేరేడుచర్ల అక్టోబర్ 11 ప్రభాతవార్త*





సమాజ ఐక్యత దేశ రక్షణే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లగొండ విభాగ్ శారీరక్ ప్రముఖ్ బేతి కన్నయ్య అన్నారు. నేరేడు చర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలుశ్రీవిజయదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందు సమాజం ఐక్యత కోసం, దేశ రక్షణ కోసం డాక్టర్ హెగ్డేవార్ మహారాష్ట్ర, నాగపూర్ పట్టణంలో 19 25న విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించారని తెలిపారు. దేశం కోసం పని చేసే సంస్థ ఆర్ఎస్ఎస్ అని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. స్వదేశీ వస్తువులనే వాడాలని, దేశం పట్ల భక్తితో పని చేయాలని కోరారు. నేడు 75 దేశాలలో సంఘం విస్తరించిందని ఆయన తెలిపారు. మొదట శ్రీసరస్వతి శిశుమందిర్ ఆవరణ నుండి ప్రారంభమైన పద సంచలన్ పట్టణ పుర వీధుల్లో నిర్వహించగా అపూర్వ స్పందన లభించింది. పలువురు మహిళలు పూలతో కవాతుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సంఘ చాలక్ అంకతి అప్పయ్య, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఖండ కార్యవాహ మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ కోటేశ్వరరావు, కొణతం సీతారాంరెడ్డి, రాచకొండ శేఖర్, గంట సంపత్, సపావత్ రాము, సత్యనారాయణరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, నోముల మల్లేశం, శ్రీనివాస్, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

*వేములపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*



పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం మొల్కపట్నంలో రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులందరికి త్వరలోనే ఇందిరమ్మ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంఅనేక సంక్షేమ పథకాలను ముందుకు తీసుకవస్తుందన్నారు. గ్రామంలో మొత్తం 20 గృహాలకు కోటి 20లక్షల 80వేలతో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, తహశీల్దార్ మహమ్మద్ సాదత్, డిప్యూటీ తహశీల్దార్ కోటేశ్వరి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఆర్ఐ స్పందన, వేములపల్లి పిఎసిఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, మాజీ వైస్‌ఎంపిపి పాదూరి గోవర్ధన, మండల పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, నాయకులు రావు ఎల్లారెడ్డి, పుట్టల కృపయ్య, పుట్టల శ్రీనివాస్, పరుశురాములు, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, రేమిడాల కరుణాకర్, నగేష్, బారి పాండు, అంజనేయులు, వెంకన్న, సురేందర్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మరిదినిగా భక్తులకు దర్శనం

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



దేవిశరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారము శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజలు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హోమం, రుద్రహోమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషిమాత అమ్మవారి ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్య పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా, బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్, వబ్బా ప్రకాశ్, నరేంద్ర విద్యాసాగర్‌రావు, బ్రాహ్మాండ్లపల్లి సంతోష్, బ్రాహ్మాండ్లపల్లి దేవి దత్తు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, గోపారపు రాజు, బ్రాహ్మాండ్లపల్లి శివప్రసాద్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, మహంకాళి ఉపేందర్, వాసా కృష్ణ, ఎర్రమల్ల ప్రసాద్, పులుసు ఎల్లేష్, మిట్టపల్లి భరత్, ఒరుగంటి కనకరత్నం, ఒరుగంటి జగదీశ్వరి దేవాయల మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

దేవిశరన్నావరాత్రులను పురస్కరించుకొని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. వీరి వెంట మునిసిపల్ అధికారులు డిఈ సత్యరావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తం

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలందరికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళల ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో, పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# గొప్ప పేద బేధాలు లేకుండా విద్యను అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యం





..కులమతాలు,తారతమ్యాలు ఉండవు

...ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో

..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు,11అక్టోబర్,ప్రభాతవార్త:** కులమతాలు ,తారతమ్యాలు లేకుండా హెచ్చు తగ్గులు ఉండకుండా అందరికీ విద్య అందేలా కృషి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మునుగోడు నియోజకవర్గం మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలానికి ఆరు చొపున 50 పాఠశాలలను కట్టిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధిలో మునుగోడు ను ఆదర్శంగా తీసుకునేలా చేస్తామని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.గతంలో విద్య వైద్యంలో నిర్లక్ష్యం జరిగిందని, దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతోపాటు అందరిపై ఉందన్నారు.గ్రామాల అభివృద్ధి జరగాలంటే ,విద్యవైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్టు షాపుల నిర్మూలనకు కంకణబద్దులు కావాలని అన్నారు. మునుగోడుకు స్కూల్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ప్రజల తరుపుల ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మునుగోడుకు రావలసిన హక్కులు, నిధులు, అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.నా మీద నమ్మకంతో గెలిపించిన మునుగోడు ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.అడీషనల్ కలెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒక ప్రాథమిక పాఠశాల ఉండటమే గగనం అనే ఈ కుగ్రామానికి ఒక గొప్ప పాఠశాలను తీసుకు రావడం సంతోషించదగ్గ విషయమని ,విద్య ద్వారానే సమాజం ముందుకు వెళుతుందని రాబోయే కాలంలో ఇంటన్నేషనల్ ఎడ్యుకేషన్ ఇక్కడ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నా కైలాష్‌నేత,రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మాజి ఎంపిఇప కర్నాటి స్వామి యాదవ్, చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం,డిపివో మురళి, తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపిడివో కె.పూజ,డిపిఎం మసవేశ్వర రావు, సిడిపివో లావణ్య,ఎస్ఐ వెంకటేశ్వర్లు, వివిద శాఖల అధికారులు ,పంచాయతీ కార్య దర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమనపల్లి సైదులు, పోలగోని సత్యం, జాజుల అంజయ్యగౌడ్,పాలకూరి యాదయ్య, వెదిరే మేఘరెడ్డి, జాల వెంకన్న యాదవ్, మేకల ప్రమోద్‌రెడ్డి, పాల్వాయి జితేందర్‌రెడ్డి, ఆరేళ్ల సైదులు, బీసం విజయ్ కుమార్,దుబ్బ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుకు నాంది

*కట్టంగూర్,అక్టోబర్ 11,ప్రభాతవార్త*

తెలంగాణలో సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపేద విద్యార్థుల భవిష్యత్తుకి నాంది అని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యతతో అందించాలని లక్ష్యంతో సమీకృత గురుకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక వసతులతో దాదాపు 25 ఎకరాల్లో ఒక్కొక్క స్కూల్ నిర్మాణం చేయడం జరుగుతుందని, నాలుగు నుండి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాబోధన జరుగు తుందన్నారు. వెనుకబడిన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన



విద్యను అందించడం ఆర్థిక సమస్యలతో చదువును మధ్యలో వదిలేయకుండా గురుకులాల విధానంలో పూర్తి వస్తువులు కల్పించడం సమీకృత గురుకులాల లక్ష్యమని వెల్లడించింది.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఈ నాయకులు అంజన్‌కుమార్ యాదవ్,దాసరి సంజయ్‌కుమార్, అభిరామ్,యూత్ నాయకులు బండారు ఆనంద్,పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి,నవీన్‌రెడ్డి, శంకర్, వంశీ, సింహాద్రి, శ్రీకాంత్,నరేష్,శివ,గిరిపాల్గొన్నారు

## బిఆర్‌ఎస్‌కు నట్వ గిరిధర్ రాజీనామా..

...13 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగింపు

..ప్రజా ప్రతినిధిగా,మండల పార్టీ అధ్యక్షునిగా,జిల్లా పార్టీ కార్యదర్శిగా పార్టీకి సేవలు

...వ్యక్తిగత కారణాలతో టిఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి



**చింతపల్లి,11అక్టోబర్,ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజి జిల్లా కార్యదర్శి నట్వ గిరిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని వ్యక్తిగత కారణాల కారణంగా, ఆరోగ్య రీత్యా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.చింతపల్లి గ్రామ సర్పంచ్‌గా , ఎంపిటిసి సభ్యునిగా, టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా , మండల పార్టీ అధ్యక్షునిగా వివిద హోదాలలో పని చేసి బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు.గత 20 సంవత్సరాలనుండి తన వెంట ఉండి అన్నివిధాలుగా సహకరించిన టిర్ఎస్ పార్టీ మండల ,గ్రామ నాయకులకు,మాజి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి,మాజి ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రసుత్తం ఏ రాజకీయ పార్టీలో చేరడంలేదని తెలిపారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటు పడతానని తెలిపారు.

## నకిరేకల్‌కు తరలిన గీత కార్మికులు

*కట్టంగూర్,అక్టోబర్ 11,ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు శుక్రవారం నకిరేకల్ పట్టణంలో జరిగిన కాటమయ్య కవచం కిట్ల పంపిణీ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లారు. ఈమేరకు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంల చేతులమీదుగా కిట్లను అందుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి కొండ లింగస్వామిగౌడ్, కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్‌లతోపాటు పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.




## ఎస్జీటీ టీచర్లను సన్మానించిన సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్

...గ్రామానికి పేరు తెచ్చినందుకు అభినందనలు

...నిరుద్యోగులను ప్రోత్సహిస్తానని హామీ



**మర్రిగూడ,11అక్టోబర్,ప్రభాతవార్త:** చదువుకునే విద్యార్థులను ,ఉద్యోగానికి సన్నద్ధం అవుతునన్న నిరుద్యోగులను ప్రోత్సహిస్తామని సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండలంలోని యరగండ్లపల్లిలో ఎస్‌జిటి టీచర్ ఉద్యోగాలు సాధించి నియామక పత్రాలు అందుకున్న ఆవంచల దర్శన్,బచ్చనగోని పుష్పలతలను ,వారి తల్లిదండ్రులను ఇంటివద్ద సంతోష్ యాదవ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు అభ్యర్థులు ఎస్జీటి ఉద్యోగాలను సాధించి గ్రామానికి పేరు తెచ్చారని,ఇందుకు వారిని అభినందిస్తున్నానని అన్నారు. దర్శన్,పుష్పలతలను ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఉన్న మిగతా విద్యార్థులు, నిరుద్యోగులు ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## దైవభక్తితోనే మానసిక ప్రశాంతత

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్,అక్టోబర్ 11,ప్రభాతవార్త*



దైవభక్తితోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలన్నారు. అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గమంతా సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, అయిపాటిముల మాజీ సర్పంచి బెజవాడ సరోజన సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలంబి

వేములపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మహిళలపై జరుతున్న దాడులు అరికట్టడంలో పాలకులు పూర్తి విఫలయ్యారని ఐద్వా జిల్లా సహాయకార్యదర్శి పాదూరి గోవర్ధశశిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం మొల్కపట్నంలో ఐద్వా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అధునికయుగంలోమహిళలపై వివక్ష చూపడం సరైంది కాదన్నారు. అనంతరం గ్రామకమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మగాని పద్మ, ఉపాధ్యక్షురాలుగా వల్లమల్ల రుతమ్మ, కార్యదర్శిగా ఇందిర, సహాయకార్యదర్శిగా నాగమ్మ, కోశాధికారిగా సావిత్రి, కమిటి సభ్యులుగా అంజమ్మ, నాగమ్మ, సైదమ్మ, జ్యోతి,ఎల్లమ్మ, రామచంద్రమ్మ, కాంతమ్మ, కళమ్మ, సులోచనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## మిర్యాలగూడ వార్త

## దేవీ నవరాత్రులను ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలి

### -ఇందిరమ్మకాలనీలో దుర్గమ్మకు కుంకుమార్చన పూజ





మిర్యాలగూడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త

దేవి నవరాత్రులను ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. అనంతరంవేణుగోపాల్‌రెడ్డి-కవితలు నవరాత్రుల సందర్భంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో నవరాత్రి సందర్భంగా మహిషాసురమర్ధిని రూపంలో అలంకారణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం 50మంది మహిళలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కుంకుమ అర్చన సామాగ్రిని వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణధనలక్ష్మి దంపతులు అందజేశారు. అనంతరం కమిటి సభ్యులు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

యాద్గార్‌పల్లిలో చింతరెడ్డి ప్రత్యేక పూజలు: మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీకనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా జిల్లా రైతుబంధు సమితి,జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అలయ నిర్మాణకర్త బంటు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కన్నెకంటి ఉపేందర్‌లు ప్రత్యేక పూజలు చేశారు. 25వ వార్షికోత్సవ వేడుకల విజయవంతానికి దాతలు భఖ్తులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు నాగేంద్రశర్మసునిత, పద్మశివ, గడ్డం కోటేశ్వర్‌రావు, కన్నెకంటి రాజేశ్వరి, గీతా అమిత్, రాహుల్, కన్నెకంటిలలిత, దివ్య, ఈశ్వరమ్మ, సరిత, బంటు దేవ వరప్రసాద్, శివమోహన్, సుజాత, వెంకటమ్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ముత్తిరెడ్డికుంటలో అన్నదానం: దేవీ శరన్ననవరాత్రుల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 19వ వార్డు ముత్తిరెడ్డికుంటలో మహిషాసురమర్ధిని అవతారంలో శ్రీ కనకదుర్గ అమ్మవారినిఅలంకరించారు. కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ పరిసరాల నుంచి పెద్ద మొత్తంలో భవానీ భక్తులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిర్వహకులు పత్తిపాటి నవాబు,మధుసూధనచారి, బన్నీ, రవి, యామిని, జగన్, పూలమ్మ, రఘు, వెంకన్న, రిషీ, భువనేశ్వర, సతీష్, యామిని, అరుణ, వై.వెంకటేశ్వర్లు, శేఖర్, సైదమ్మ,శోభారాజ్, శ్రీనివాస్‌సింగ్, హన్మంతరావు, వెంకటేశ్వర్లు, శ్రీరామోజు వెంకటాచారి, ఈశ్వరాచారి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వీర్లపాలెంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన, గ్రాయాలపాలైన బాధిత కుటుంబాలనుశుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పరామర్శించారు. గురువారం వ్యవసాయ పనులు చేస్తున్న కూలీలపై పిడుగు పడడంతోవీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు పాతులోతు గుగాని, తేజావత్ సక్రియ, తేజావత్‌కళావతిలు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి హనిమి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గాయాలపాలైన క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు తాను అండుగాఉంటానని భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి అందే నష్టపరిహారం వెంటనే బాధిత కుటుంబాలకు అందేలా చూడాలని తహశీల్దార్ జవర్‌లాల్‌ను అదేశించారు. అయన వెంట తాజా మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, ఉపసర్పంచ్ నాగునాయక్, కోటిరెడ్డి, లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్నయాదవ్,బూసిరెడ్డి జానకిరెడ్డి, రూపావత్ సైదాలున్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ

### ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలకు మిర్యాలగూడ మాజీ ఎవెృల్యే నల్లమోతు భాస్కర్‌రావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. హిం దువుల అతిపెద్దపండుగ దసరాని కుట ుంబ సభ్యులంతా కలిసి సంత ోషంగా జరుపుకోవాలని అకాం క్షిస్తూ ప్రకటన విడుదల చేశారు.

## దాతృత్వంతో చేసే దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం,11అక్టోబర్,ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో దాతృత్వంతో దాతల చేసే సేవలు అభినందనీయమని స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.దేవి శరన్నవారత్రోత్సవాల సందర్భంగా స్థానిక కోదండరామాలయం వద్ద దాతలు సోమనబోయిన సందీప్ హారిక దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన మహాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్పదని , అమ్మవారి కృప,కరుణ కటాక్షాలతో లోక కళ్యార్థం చేసే ఈ కార్యక్రమాలు మానవాళికి సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగేలా అమ్మవారి దీవెనలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో భవాని స్వాములు, నిర్వాహక కమిటీ సభ్యులు ,అనుముల వెంకట్‌రెడ్డి, చేపూరి మట్టయ్య ,తదితరులు ఉన్నారు.



## పోటా పోటీగా సద్దుల బతుకమ్మలను పేర్చిన రాజాపేట కురుమ కులస్తులు

రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కురుమ కులస్తులు గురువారం జరిగిన సద్దుల బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి వివిధ రకాల పూలను సేకరించి పోటా పోటీగా బతుకమ్మలను పేర్చారు. దీంతో ఎక్కువ బతుకమ్మలు అందంగా ఎత్తుగా అయ్యాయి. కురుమ సంఘం స్థలంలో మహిలలు పెద్ద బతుకమ్మలను పేర్చి ఆనందంగా సంతోషంతో పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకున్నారు. 45 కుటుంబాలు ఉన్న కురుమ సంఘం వాళ్లు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆప్తులు, బంధువులు, గ్రామస్తులు పండుగలో పాల్గొన్నారు. అనంతరం సమీప కుమ్మరి కుంటలో పెద్దగా పేర్చిన బతుకమ్మలను పాటలు పాడుతూ వెళ్లి నిమజ్జనం చేశారు.

## ఘనంగా ఆయుధపూజ



త్రిపురారం,11అక్టోబర్,ప్రభాతవార్త:

దసరా పండుగను పురస్కరించుకుని మహార్నవమి సందర్భంగా శుక్రవారం మండలంలోని నీలాయిగూడెం విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ నాగేళ్ల రవీందర్‌రెడ్డి ఆయుధపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ ఉప కేంద్రంలోని విద్యుత్ సరఫరా ప్రధాన ఉపకరణాలను సంప్రదాయబద్దంగా పూజించి దుర్గామాత చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలతో ఆయుధ పూజ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ పవన్ కుమార్,లైన్‌ఇన్స్పెక్టర్ వాషింగ్టన్,లైన్‌మెన్లు మోతిలాల్ నాయక్, మురళి నాయక్ , నరసింహారావు,సహాయ లైన్‌మెన్‌లు మధుస్వామి,నాగయ్య, ఆపరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి...ఉద్యోగం సాధించారు

మోతె,11అక్టోబర్,ప్రభాతవార్త:

కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని ,కష్టాలు ఎదురయాృయని లక్ష్యాన్ని వదిలేయకుండా ,ఓ వైపు కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటూనే అనుకున్న లక్ష్యాన్ని సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.చిన్నచిన్న ఆటుపోట్లకు ఇబ్బందులు పడి లక్ష్యాన్ని వదిలేయాలనే ఆలోచన రానివ్వకుండా లక్ష్య సాధనకు ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని ఉద్యోగ అభ్యర్థులకు సూచిస్తున్నారు.మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు ఉపాధ్యాయ ఉద్యోగులుగా ఎంపికయ్యారు.

తండ్రి కల నెరవేర్చిన తనయుడు: మండలంలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన షేక్ నజీర్‌ది నిరుపేద కుటుంబం.ఆర్థికంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నా అవేవి లెక్క చేయక ఉద్యోగానికి సన్నద్ధమయ్యారు.4 సంవత్సరాల క్రితం తండ్రి మృతి చెందాడు.తండ్రి కోరిక మేరకు 3 సంవత్సరాలుగా ఉద్యోగ సాధనే లక్ష్యంగా శ్రమించి డిఎస్సీ ఫలితాల్లో అర్హత సాధించి సోషల్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు నజీర్.నాడు కానిస్టేబుల్ ..నేడు ఉపాధ్యాయురాలు మండలంలోని కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన కొమ్ము గణిత చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది.మేనమామ సహకారంతో







చదువుకొని 2018లో సివిల్ కానిసే ్టబుల్‌గా ఉద్యోగం సాధి ంచిం ది.అ యినా ఉపాధ్యాయురాలు కావాలనే దృఢ సంకల్పంతో ,ఉద్యోగం చేస్తూనే మరోపక్క ఇష్టమైన కొలువు సాధించాలనే పట్టుదలతో చదివారు. ఉపాధ్యాయ కొలువు సాది ంచాం ్ఁ.ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# సూర్యాపేట వార్త

## ఘన సత్కారం

మోతె,11అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మామిళ్ల గూడెం గ్రామానికి చెందిన షేక్ నజీర్ ఇటీవల జరిగిన డిఎస్సీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సంపాదించాడు.దీంతో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల యామాన్యం నజీర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం చైర్మన్ జానిమియా మాట్లాడుతూ నజీర్ పేదరికంలో పుట్టి ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని పోరాడి ఉద్యోగం సాధించడం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు.మామిళ్లగూడెం గ్రామంలోని నిరుద్యోగ యువత నజీర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.దాతల సహకారంతో నిరుద్యోగుల కోసం ఒక లైబ్రరీ ఏర్పాటు జరిగేలా గ్రామ పెద్దలు చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల డీన్ అజాహారుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్ అబ్దుల్ అజాద్, నాగుల్ మీరా, చాంద్ మహేష్ ఇందిరాల, మహేష్చపాల్గొన్నారు.

## షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట :

పట్టణంలో శనివారం విజయదశమి సందర్భంగా జమ్మగడ్డలో జరుగు జమ్మి పూజ ఏర్పాట్లను మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విజయదశమి రోజు జమ్మిపూజ ఏర్పాట్లలో భాగంగా జమ్మిగడ్డ యంపిడిపి కార్యాలయ ఆవరణలో ప్రజల సౌకర్యార్థము లైటింగ్ స్టోన్ డస్ట్ పోసి జమ్మి పూజ ప్రాంతము లెవెలింగ్, త్రాగునీరు, భారీ కేడింగ్ స్టేజ్ ఏర్పాటుతో పాటు సంతోషి మాత దేవస్థానము వారి ఆధ్వర్యంలో దేవతా మూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేయుట జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్



అసిసెటెంట్‌లు ఎం.డి. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, సంతోషిమాత గుడి ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళి, కమిటీ మెంబర్ గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మండల ఉపాధ్యాయులు

### శుభాకాంక్షలు తెలిపిన అధ్యక్ష కార్యదర్శులు

పెన్‌పహాడ్,11అక్టోబర్,ప్రభాతవార్త:

రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పెన్‌పహాడ్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు రాష్ట్ర నాయకులుగా ఎన్నికయ్యారు.కాగా సీనియర్ నాయకులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నెమ్మని వెంకటేశ్వర్లు,జెడ్పీహెచ్ఎస్ భక్తళాపురం,యరగాని లింగయ్య జెడ్పీహెచ్ఎస్ గాజుల మల్కాపురం,మామిడి వెంకటయ్య ప్రాథమికోన్నత పాఠశాల దోసపాహాడ్ , ఎండి జమాల్ షరీఫ్ జెడ్పీహెచ్ఎస్ లింగాల, కొనుగంటి గవాస్కర్‌రెడ్డి మండల ప్రజాపరిషత్ పాఠశాల లాల్‌సింగ్ తండా, అదేవిదంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల ప్రభాకర్ జెడ్పీహెచ్ఎస్‌గాజల మల్కాపురం, యర్రంశెట్టి రవీందర్ జెడ్పీహెచ్ఎస్ అనంతారం, రాచూరి కృష్ణయ్య మండల ప్రజా పరిషత్ ఎస్సీ కాలనీ ,అన్నారం,రాష్ట్ర కార్యదర్శిగా బొమ్మిడి కృష్ణయ్య జెడీ ్పహెచ్ఎస్ పెన్ పహాడ్ ఎన్నికయ్యారు.వీరు ఎన్నికలకు సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగేళ్ల జితేం దర్‌రె డ్డి,తీ ు ౕల నరేష్‌కకు ధన్యవాద్యాలు తెలిపారు.అదేవిదంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంద్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.









## అన్నదానం మహాదానం

### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోవిందరావు

పెన్‌పహాడ్,11అక్టోబర్,ప్రభాతవార్త:

అన్నదానం అన్ని దానాలకన్నా మహాదానమని రైస్ మిల్లర్స్



అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొండమీది గోవిందరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ,దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నదేవర నాగార్జున జూలూరు పిచ్చయ్య చారి,సతీష్, కృష్ణ చారి, వెంకట్‌రెడ్డి,నాగరాణి, సరిత,నాగలక్ష్మి,నాగమణి, నిర్మల పాల్గొన్నారు.

## వెండి కిరీటాలు బహుకరణ

నూతనకల్,11అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత శంబులింగేశ్వర స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన కాప రవికుమార్ దంపతులు అమ్మవారికి వెండి కిరీటం,బయ్య రవికుమార్ యాదవ్‌దంపతులు విఘ్నేశ్వరునిడి వెండి కిరీటంలను శుక్రవారం బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీరామ శర్మ మాట్లాడుతూ దాతల దంపతులతో స్వామివార్లకు అభిషేకాలతో సంప్రోక్షణ చేసి విగ్రహాలకు ధరింపజేయడం జరుగుతుందని ,ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేయాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చురుకంటి చంద్రారెడ్డి, కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటి లక్ష్మయ్య మరణం తీరని లోటు

### ...కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె,11అక్టోబర్,ప్రభాతవార్త:

బిఆర్‌ఎస్వీ మండల అధ్యక్షులు దోసపాటి నరేష్ తండ్రి దోసపాటి లక్ష్మయ్య మృతి కుటుంబానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం లక్ష్మయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, మాజి ఎంపిటిసి పగడాల వెంకట్‌రెడ్డి,మాజి సర్పంచ్ ఇండ్ల వెంకటేశం,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు షేక్ పాషా, ముంత నరేష్ , బోడబండ్లగూడెం మాజి సర్పంచ్ సాయి, జిల్లపల్లి లెనిన్,జిల్లపల్లి ముత్తయ్య,సాయి ,సైదు ఉన్నారు.



## పేకాటరాయుళ్ల అరెస్టు

త్రిపురారం,11అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నవారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండల కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ ఈపూరి వీరయ్య ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బాబాసాయిపేట రహదారిలోని శ్రీ శ్రీనివాస మోడరన్ రైస్ మిల్లు ఆవరణలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరంపై ఆకస్మికంగా దాడి చేసి నలుగురు వ్యక్తులను పట్టుకొనగా, మిగిలినవారు పారిపోయారని తెలిపారు.పట్టుబడినవారిలో నామా వీరయనయ,శివనేని నాగయ్య, మాతంగి నరేష్, పడిశల శ్రీనులుగా గుర్తించి వారి వద్దనుండి రూ.2280 నగదును స్వాధీనం చేసుకొని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# యాదగిరీషుని సేవలో న్యాయమూర్తి బండారి శ్రీలత

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాది బండారి శ్రీలత తన కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్జి బండారి శ్రీలత బాలరాజు దంపతులను కుటుంబ సభ్యులను ఆలయ అధికారులు సాంప్రదాయంగా ఆలయం మర్యాదలతో స్వాగతం పలకగా అర్చక స్వాములు మంత్రోచ్ఛారణలు చేసారు. ప్రధాన ఆలయంలో ధ్వజస్తంభం దర్శించుకుని అనంతరం స్వయంభులకు విశేష పూజలు నిర్వహించారు. స్వయంభులను ప్రత్యేకంగా దర్శించుకొని జడ్జి శ్రీలత కుటుంబ సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. అష్టోత్తర పూజలను నిర్వహించిన అర్చకులు ఆలయ ముఖ మంటపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తుల వద్ద స్వర్ణపుష్పార్చన గావించారు. వేద ఆశీర్వచన మంటపంలో అర్చక బృందం మంత్రోచ్ఛారణలతో పేద ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని జడ్జికి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్జి కుటుంబ సభ్యులు ఆకిరెడ్డి రమేష్ సరళ, శివ అభి ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.



# మహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గామాత

*రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :*

శ్రీదేవి శరన్నవరాత్రోత్సవములలో భాగంగా శుక్రవారం శ్రీ మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని వివేకానంద, పొట్టి శ్రీరాములు విగ్రహాల కూడలి వద్ద రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుతీరిన అమ్మవారికి రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్,రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ – స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి అలంకార విశిష్టతను పూజారి చలివేదుల రాజేశ్వరశర్మ వివరించారు. కుంకుమార్చన గావించి, నామర్చన పూజల్లో పాల్గొన్నారు. ఓం శ్రీ మాత్రే నమ: మంత్రం జపిస్తూ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. పులిహోర పొంగలి ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. పూజారి రాజేశ్వరశర్మ భక్తులకు ఆశీర్వచనం చేయగా, రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పూజలో పాల్గొన్న ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్‌ను ప్రత్యేక జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. మహాత్మగాంధీ కూడలి వద్ద ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ సిబ్బందికి బట్టలు, చీరలు పంపిణీ చేసిన గౌటె లక్ష్మణ్

*రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

: రాజాపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ శుక్రవారం బట్టలు, చీరలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా గౌటె లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివన్నారు. ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి గ్రామంలో పారుశుద్ధ్య పనులు చేస్తూ ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా, గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం శ్రమిస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. తన వంతు బాధ్యతగా గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలుపుతూ సత్కరిస్తున్నట్లు గౌటె లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె లక్ష్మణ్ పద్మ దంపతులు, మిత్రులు తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం దంపతులు, పూసరాజు, కనకయ్య,శ్రీకాంత్, కృష్ణ, సతీష్, అరుణ్, శివ, వంశీ, సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది రాము, మల్లేష్, యాధగిరి, కనకయ్య, నాగరాజు, లక్ష్మి నారాయణ, సత్తయ్య, చంద్రమ్మ, లక్ష్మి, దానమ్మ, రేణుక, చిత్తారమ్మ, వరలక్ష్మి, రవి, ఆనందం గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తమ సేవలు, కష్టాన్ని గుర్తించిన గౌటె లక్ష్మణ్ సత్కరించడం పట్ల గ్రామ పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రాజాపేట పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

*రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :*

రాజాపేట పోలీస్ స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆయుధ పూజ నిర్వహించారు. ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్,ఇతర పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. షమీ పూజ, ఆయుధ పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయకంగా జరిపారు.



## మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి జిల్లా యాదవేంచేసి ఉన్న శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆఆలయమైన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో తొవిమ్మిదవ రోజు మహిషాసుర మర్దినీ దేవీ అలంకారంలో అమ్మవారి దర్శనం, ప్రాత:కాల పూజ స్థాపితదేవత హవనం అర్చనలు, పారాయణములు, గాయత్రీ జపములు, లలిత సహస్రనావ వార్చన, మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంకాలం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు సువాసినీ పూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## యాదాద్రి భువనగిరి వార్త

# ఎమ్మెల్యేకు చిత్రపటం అందజేత

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటలో కృష్ణారెడ్డి నగర్‌లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం బీటీ రోడ్డును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బహదూర్ పేట 6వ వార్డు గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, యువజన నాయకులు అంగడి ఆంజనేయులు ఎమ్మెల్యేలతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ల సిద్ధులు, వట్టిపల్లి రాములు, శేఖర్, జహంగీర్, శివకుమార్, విక్రమ్, జెట్టా సిద్ధులు, వస్పరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

*ఆలేరు ప్రభాతవార్త:*



సద్దుల బతుకమ్మ సంబరాల వేడుకలు పురస్కరించుకొని గురువారం రాత్రి మున్సిపల్ పరిధి 12వ వార్డు రామ్ శివాజీ నగర్‌లో మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మను ఆనందోత్సాహాలతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ నర్సింహులు, జహంగీర్, కర్రె అజయ్, రమేష్, శ్రీకాంత్, సంపత్ పాల్గొన్నారు.

# షాషా కంపెనీ యాజమాన్యంకు తొత్తులుగా వ్యవహిరస్తే ఊరుకోం

## -తాత్కాలికంగా సర్వే వాయిదా

*రాజాపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని 216 సర్వే నెంబర్‌లో గల షాషా ప్రైవేట్ కంపెనీ స్థలం సర్వే పారదర్శకంగా జరగకపోతే ఆందోళన చేపట్టనున్నట్లు, అనుకూలంగా ప్రవర్తిస్తే ఊరుకోమని రైతులు హెచ్చరించారు. గురువారం బేగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 216 సర్వే జరుగుతున్న సమయంలో రాజాపేట మండలం సర్వేయర్‌కి ఉన్నత స్థాయి ఉద్యోగం వచ్చినందున సర్వే తాత్కాలికంగా నిలిపివేశారు. కొత్త సర్వేయర్ వచ్చిన తర్వాత పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఇట్టి సర్వే నెంబర్‌లో 530 ఎకరాలు ఉన్నందున సర్వేకు ఎక్కువ సమయం పడుతుందని తెలియజేశారు. మండల తహశీల్దార్ బేగంపేట రైతులకు, షాషా కంపెనీ వారికి ఈ నెల 16వ తేదిన సంబందించిన పాస్ పుస్తకాలు వెంట తీసుకొని తహశీల్దార్ కార్యాలయం వద్దకు రావాలని ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీమహిషాసురమర్ధినీ దేవి అమ్మవారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు అక్టోబర్ 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాల యంలో, శ్రీవేణుగోపాలసా ్వమి ఆలయంలో శుక్రవారం శ్రీమహిషాసురమర్ధినీ దేవి అలంకారంతో అమ్మవారికి సామూహిక సహస్రనామ కుంకుమార ్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అన ్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు శాస్రోక్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. అమ్మవారికి బెల్లంతో వండిన అన్నం, చింతపుండు పులిహోర, గారెలు, పాలతో చేసిన పాయసం, అప్పాలు, నైవేద్య ప్రసాదంగా ఆరగింపు చేసి భక్తుల ందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భజన కోలాటములు, పలు



సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలి

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

కనకదుర్గ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పట్టణ గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ అన్నారు. శు క్రవారం పట్టణంలోని 17వ వార్డు గౌడ్స్ బజార్ నుండి ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ ్మవారి వి గ్రహాన్ని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నవరాత్రులు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు జరిపించి, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినందుకు కమిటి సభ్యులకు అభినందనలు తెలిపారు. అమ్మవారి దయతో పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్‌గౌడ్,



బెల్లంకొండ సంధ్య, శోభారాణి, కొమ్మగాని రాములమ్మ, బెల్లంకొండ నాగరాజు, ఎలక సా ్వతి, ధనలక్ష్మి, భవాని, చైతన్య, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు పల్లపు మహేశ్వరరావు దంపతులు, బి.శ్రీనివాస్ దంప ్తులకు ఆలయ కమిటి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ



అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగా ని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణు గోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్ర వారం గోమాతకు గోపూ జ కార్య ఘనంగా నిర్వహించారు. ఈ కార ్యక్రమానికి సహకరించిన వారు పల్లపు మహేశ్వరరావు దంపతులు, బి. శ్రీనివాస్ దంపతులకు ఆలయ కమిటి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగా ని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## దేవాలయాల కమిటి నియామకానికి నోటిఫికేషన్

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం, మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని శ్రీసీతా రామచ ంద్రస్వామి దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ శు క్రవారం జారీ చేసినట్లు ఆలయ ఈవో గుజ్జు ల కొండారెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైద్రాబాద్‌వారి ఆర్‌సి నెం.ఎఫ్ 4/12848/2024-9 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 20 రోజుల్లోపు నల్లగొండ దేవాదాయశాఖ, సహాయ కమీషనర్ వారికి దరఖాస్తు చేసుకోవలసిందిగా అన్నారు.

## ఘనంగా లక్ష కుంకుమార్చన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*



పట్టణంలోని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా చివరిరోజు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిరహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ప్రతిరోజు జరుగుతున్న కుంకుమార్చనల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వైభవంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని చేశారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, తీర్థప్రసాద వినియోగాలు తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యశర్మ, రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### ఇద్దరు ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు ఉద్యోగాలు

**- ఏఎంవిఐగా ఒకరు, ఎస్‌జిటి టీచర్‌గా మరొకరు ఎంపిక**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సై ్జ్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున ్న కానిసే ్టబు ళ్లు ఇద్దరు ఉన్నత ఉద్యోగాలు పొ ందారు. పోలీస్ స్టేషన్‌కు చ ెందిన ఎక్సై ్జ్ కానిస్టేబుల్ జ ాటోతు సైదులు అసిస్టెంట్ మోటా ర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా, మరొక కానిస్టేబుల్ బరిగెల నవీన్‌కుమార్ గత రెండు రోజుల క్రితం ప్రకటించిన డీ ఎస్సీ ఫలితాల్లో ఎస్‌జిటి టీచర్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగాలు పొందిన ఇద్దరు కానిస్టేబుళ్లను ఎక్సై జ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి, ఎస్‌ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, వెన్నెల, ఇతర సిబ్బంది అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# హుజూర్ నగర్ వార్త

## గ్రామీణ ప్రజలకు వైద్యం, ఉచిత మందులు సక్రమంగా అందించాలి

**- జిల్లా వైద్యాధికారి కోటాచలం**

*మేళ్లచెరువు అక్టోబర్ 11 ప్రభాతవార్త*



స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను శుక్రవారం జిల్లా వైదా ్యధికారి కోటాచలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలందరికీ ఉచిత వైద్యం, ఉచిత మందులు స క్రమంగా అ ందించాలని, వైద ్య సిబ్బంది ప్రతిరోజు రాత్రింబవళ్లు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాలని, హాస్పటల్‌లో డెలివరీలు ఎక్కువగా చేయాలని, ప్రభుత్వ హాస్పటల్‌లో డెలివరీలు అయ్యేందుకు గర్భిణీలను ప్రోత్స హించ ాలని అన్నారు. సీజనల్ వ్యాధులను, వివిధ రకాల విష జ్వరాలను అరికట్టేందుకు దోమలను నివారించాలని, ఇల్లు, ఇంటి పరిసరాలు, పుర వీధులు, మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంటేనే దోమలను నివారించవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార ్యక్రమాల్లో డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ అశోక్, సిసి శ్రీనివాసరావు, సిహెచ్‌వో వినోద్‌కుమార్, కుమారి, వినోద్, బందిల రాములుతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధినిగా అమ్మవారు

*నేరేడుచర్ల అక్టోబర్ 11 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా తొమి ్మదవరోజు శనివారం అమ్మవారిని శ్రీవ ుహిషాసురమర్ధిని దేవిగా అలంకరించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతే ్యక పూజా కార్యక్రమాలు, అర్చనలు, శ్రీచండీ సప్తశతి పారాయణం తదితరాలు నిర్వహించారు. అత్యధిక సం ఖ్యలో భక్తులు పాల్గొని మహిషాసురమర్ధిని దేవిని దర్శించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

## మేళ్లచెరువులో డ్రై ఫ్రూట్స్‌తో అమ్మవారి అలంకరణ

**- దర్శించుకుంటున్న వేలాది మంది భక్తులు**

*మేళ్లచెరువు అక్టోబర్ 11 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ ్లచెరు వులో శుక్రవారం శ్రీవనదుర్గా దేవి ఆలయంలో అమ్మవారిని జీ డి ప ప్పు, బాదం, కిస్‌మిస్, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌తో గొప్పగా అ లంక రించారు. ఎక్కడా లేని విధ ంగా డ్రై ఫ్రూట్స్ అలంకారం గొ ప్పగా ఉండటంతో వేలాది మంది గ్రామ ప్రజలు, భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు దర్శించుకొని అమ్మ వారికి నమస్క రించుక ుంటున్నారు. డ్రై ఫ్రూట్ ్స తో అలంకరణ గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ముందస్తుగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యుల అరెస్టు

తుంగతుర్తి 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తిరుమలగిరిలో శంకుస్థాపన సందర్భంగా ముందస్తుగా తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులను అరెస్టు చేశారు. తిరుమలగిరిలో జరిగే ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే ఉద్దేశంతో తెల్లవారుజామున పోలీసులు వారిని ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యుడు తడకమళ్ల రవికుమార్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకే మమ్మల్ని అరెస్టు చేశారని ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని ఇలాంటి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ



అరెస్టులకు భయపడేది లేదని నేడు తొండ తిరుమలగిరిలో నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమాన్ని బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని సాయంత్రం వదిలిపెట్టారు. అరెస్టయిన వారిలో గునిగంటి సంతోష్, బొంకూరి మల్లేష్, కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయికిరణ్, మల్లికార్జున్, అనిల్, మధు, సురేష్, సుధాకర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# దసరా సందర్భంగా వాటర్ క్యాన్ల పంపిణీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని 2వ వార్డుకు సంబంధించి గచ్చుబాయి, యూసఫ్ నగర్‌లలో శుక్రవారం ఫిషర్ మెన్ జిల్లా చైర్మన్ సామల రాజు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులోని పలు సమస్యలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, ఇండ్ల నరసింహ, శాగంటి జహంగీర్, రాంచందర్, అంజయ్య, రాములు, ఎండీ.ముబీన్, శ్రీనాధ్, లతీఫ్, నగేష్, సామల విజయ్ కుమార్, కార్తీక్, అజయ్, మధు, పోస సత్యనారాయణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమాత నవరాత్రి ఉత్సవాలు

మద్దిరాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మద్దెల పెదగాని వెంకన ్న రమ దంపతులు అతని సోదరుడు మద్దెల శ్రీనివాస్ జ్ఞాపకార్థం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి భక్తులకు అన్నదాన ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో యూడల్ అధ్యక్షుడు బొమ్మర ఉపేందర్, పులిగుజ్జ సుధాకర్, వల్లపు రమేష్ యాదవ్, బొమ్మెర సైదులు, బాలకృష్ణ, తుమ్మ నరేష్, బొమ్మెర రామ్మూర్తి, మద్దెల ఖాసీం, లింగయ్య, రాము, రాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్నప్రసాద వితరణ

## .ప్రారంభించిన సురేష్‌రావు

పెన్‌పహాడ్,11అక్టోబర్,ప్రభాతవార్త:

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని వివిగ గ్రామాలైన అన్నారం బ్రిడ్జి, అనంతారం గ్రామాల్లో అమ్మవారి మండపాల వద్ద శుక్రవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ప్రారంభించి మాట్లాడారు. దేవి నవరాత్రి ఉతనసవాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.ఈ అన్న ప్రసాదవితరణను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, నకరికంటి వెంకన్న, ఉపేందర్, సామ సురేందర్‌రెడ్డి,నీలకంఠం జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మోటకొండూర్ మండల ప్రజలకు

## విజయదశమి శుభాకాంక్షలు

## -కాంగ్రెస్ పార్టీ ర్త్రాష నాయకులు యెల్లంల సంజీవరెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలోని మోటక ొండూర్ మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ.. నియె ాజకవర్గ ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, అషె ్టశ్వర్యా లు కలగాలని అదేవిధంగా రైత ులందరూ కూడా సుఖ స ంతోషాలతో వారు అన్నుకున్న కోరికలు నెర వేరాలని మనస్ఫూర్తిగా దుర్గామాతను వేడుకుంటున్నట్లు తెలిపారు.

# ఆయుధ పూజలో పాల్గొన్న ఏసీపీ రమేష్ కుమార్

తుర్క్రపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు దసరా పండుగ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఆయుధ పూజలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్, ఏఎస్ఐలు బాల నరసింహ, లతీఫ్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.






# ఆర్థిక సహాయంలో స్నేహితుల ఉదారత

పెన్‌పహాడ్,11అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాసారం గ్రామానికి చెందిన గద్దల సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు భార్య దీపిక, కుమార్తె ఆర్వి ఉన్నారు.కాగా అయనతో చదువుకున్న 2005 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ మిత్రులు స్పందించి మిత్రుడి భార్య,కుమార్తె భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఒక లక్ష,15వేల రూపాయలను సమకూర్చి మృతుని కుమార్తె ఆర్వి పేరుమీద శుక్రవారం స్థానిక ఏపిజివిబిలో 18 సంవత్సరాల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అట్టి పత్రాలను మృతుని భార్యకు అందజేశారు.19 సంవత్సరాల తమ స్నేహబంధాన్ని మర్చిపోకుండా మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన సుధాకర్ స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని అభినందించారు.

# మహిషాసురమర్ధినిగా దర్శనమిచ్చిన కనకదుర్గ

పెన్‌పహాడ్,11అక్టోబర్,ప్రభాతవార్త:



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు కనకదుర్గ అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చింది. మండలంలోని లింగాల గ్రామంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయకమిటీ చైర్మన్ కెసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు ,స్థానిక అర్చకులు సత్యనారాయణశర్మ చేతలమీదుగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సూర్యాపేట జిల్లా తరుపున చేపట్టిన కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట వాస్తవ్యులు కిషోర్ ఉమామహేశ్వర్ దంపతులు అమ్మవారికి 15వేల విలువ చేఊసే బంగారు ముక్కుపుడకను అర్చకునికి అందించారు.అనంతరం రాత్రివేళ అమ్మవారి గుడి సేవ నిర్వహించారు. నేడు మాలధారణ స్వాముల ఇరుముడి , అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కోటిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మామిడి అరవిందు, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు దుర్గయ్య, పాల్వాయి ప్రభాకర్, మహిళలు,భక్తులు,స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చారిత్రాత్మకం

**- పదేళ్లలో కేసీఆర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు**

**- నాణ్యమైన విద్య అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదు**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైందని, త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా స్కూల్‌శంకుస్థాపన అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాణ్యమైనవిద్యను పేద విద్యార్థులకు అందించే ప్రయత్నం ఏనాడూ చేయలేదని మండిపడ్డారు. ఒక్కరోజు కూడా



విద్యావ్యవస్థపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ట్రిపుల్ ఐటీని సందర్శించిన కేటీఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. గత ప్రభుత్వంలో సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎవరికి రాలేదన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ పదవులలో సింహభాగం మొదటి కాంగ్రెస్ నాయకులకే అన్నారు. గ్రూపు రాజకీయాలకు నియోజకవర్గంలో తావులేదని ఈసందర్భంగా కడియం స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థుల అభ్యున్నతికోసం కార్పోరేట్‌స్థాయి విద్యను అందించే దిశగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా 28నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియచేశారు. వీటిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు కలిపి ఒకేచోట ఏర్పాటు చేయబోతున్నారని పేర్కొన్నారు. అన్నివర్గాల వారు కలిసి ఒకచోట ఓ కుటుంబంలో చదువుకునేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. కేవలం చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణం కాకుండా క్రీడలు, వినోదం వంటివి విద్యార్థులకు అందిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో త్వరలో ఎంతో చారిత్రాత్మకమైన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సీఎం చేతుల మీదుగా చేసుకోబోతున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈపండగ అందరి కుటుంబాలలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా దుర్గమ్మ వారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 200 మందికి అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త*

పట్టణ కేంద్రంలోని మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రోజు నిరుపేదలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇంతటి మంచి కార్యానికి పూనుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థ ద్వారా ఎంతో మంది తమ జీవితాలలో ఉన్న ముఖ్యమైన రోజులలో అన్నదానం నిర్వహించడానికి సంస్థ ఒక మంచి వేదికగా మారింది. శుక్రవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పోలగోని నాగరాజు ఆయన తల్లి పోలగోని బుచ్చమ్మ జ్ఞాపకార్థం 200 మంది బాటసారులు, నిస్సహాయులు, నిరుపేదలకు అన్నదానం చేశారు. సంస్థ నిర్వాహకులు ద్రైద నాగరాజు చేస్తున్న ప్రయత్నం ఎంతో హర్షణీయమని దాతలు పేర్కొన్నారు. మనకు తోచిన విధంగా నలుగురికి కడుపునిండడానికి అన్నం పెట్టడానికి తమ సహాయ సహకారాలను అందించాలని నాగరాజు కోరారు.

# రతన్ టాటా గొప్ప మహోన్నత మైన వ్యక్తి

*పాలకుర్తి, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో వేలాది పరిశ్రమలు పెట్టి లక్షలాదిమంది ఉపాధినిస్తూ లక్షలాదిమందికి విజయం అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి కీర్తిశేషులు రతన్‌టాటా అని మహాత్మా హెల్పింగ్ అండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ అన్నారు. రాజీవ్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో రతన్‌టాటా సేవలు ఎన్నటికీ మరువలేవని అన్నారు. ఆయన మరణం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు నిరుద్యోగ లోకానికి తీరని లోటు అన్నారు. రతన్‌టాటా జంతు ప్రేమికుడు, అజాత శత్రువు అంటూ ప్రజలు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, వీరమళ్ల బాబయ్య, తమ్మి మధు, లింగయ్య, యువచైతన్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు

**- ఆరునెలలుగా జీతాలు లేక ఇబ్బందులు**

*జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



ఆరునెలల నుంచి చేస్తున్న పనికి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనగామ ఎంసీహెచ్ ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులు రోడ్డెక్కారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆరునెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఆస్పత్రి ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో గత మూడేళ్లుగా ఎంసీహెచ్ ఆస్పత్రిలో అరవైకి పైగా పారిశుధ్య కార్యక్రమంతోపాటు పలు పనులల్లో ఉద్యోగం చేస్తున్నామని, మూడేళ్లుగా జీతాలు సరిగా రావడంలేదని, కొంతమందికి మూడు నెలలనుంచి ఆరునెల నుంచి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. తెల్లవారితే దసరా పండుగ ఉంది కానీ ఇంతవరకు కూడా మాకు ఒక్కనెల జీతం కూడా వేయలేదన్నారు. తమ పిల్లలకు ఫీజులు కూడా కట్టుకోలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నామని, ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించి సక్రమంగా జీతాలు ఇచ్చే కాంట్రాక్టర్‌ను పెట్టాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. ఆస్పత్రిలో పారిశుధ్య కార్యక్రమంలో రోజువారీ పనులు చేసుకునే వారమని, పరిస్థితులను అర్థం చేసుకుని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయమై కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందచేస్తామని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తెలియచేశారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# వీధికుక్కల దాడిలో విద్యార్థికి తీవ్రగాయాలు

*జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో వీధికుక్కల దాడిలో చిన్నారి విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన ఒకటవ తరగతి చదువుతున్న మాదంశెట్టి మహోన్నత్ (7) ఇంటిబయట ఆడుకుంటుండగా ఆకస్మాత్తుగా వీధికుక్కలు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా వెంటనే కుటుంబ సభ్యులు మహోన్నత్‌ను చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జనగామ పట్టణంలో అన్నివార్డులలో కూడా వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేల అయ్యిందంటే చాలు చిన్నాపెద్దా బయటకు వెళ్లలంటేనే జంకుతున్నారు. వీధులలో బైక్‌లపై వెళ్లేవారిని సైతం వదలకుండా వారివెంట పడుతుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న అధికారులు ఆ తరువాత పట్టీపట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీధులలో పదులసంఖ్యల్లో కుక్కలు స్వైర విహారంతో చిన్నారులను గాయపరుస్తుండడంపట్ల అధికారులు, ప్రజాప్రతి నిధుల పనితీరుపట్ల ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధులలో సంచరిస్తూ చిన్నారులను గాయపరుస్తున్న వీధికుక్కలపట్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# చీరలు, మెమోంటోలు అందచేసిన పొన్నాల నాగరాజు

*రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రతీ సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా ఆకర్షణీయంగా ఉన్న బతుకమ్మలను ఎంపికచేసి ఆ మహిళా సోదరీమణులకు మెమెంటోలు, చీరలను సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు బహుమతులు పంపిణీచేశారు. ప్రథమ బహుమతిని దుంప రేణుక, గాదె సిద్దెంకి వసంత, బోనాసి అరుణ, మడుపు గాయత్రి, ఉత్తెపుఉమారాణి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి పల్లపు అంజమ్మ, గాదె సిద్దెంకి హరిత, కొత్తపల్లి శోభ, పుప్పాల రమాదేవి, ద్యాగల సత్తెమ్మ బహుమతులు పొందారు. తృతీయ బహుమతి పల్లపు భాగ్య, గాదె సిద్దెంకి కవిత, బోనాసి ఎలేంద్ర, మడికంటి అరుణ, బోయిని కవిత, పొందారు. ఉత్తమ బతుకమ్మ పాటల గాయకురాలుగా మద్దెల బాలమణి, కొట్టె వెంకటమ్మ, గనిపాక యాదలక్ష్మి, మడుపు దేవేంద్ర, ద్యాగల మల్లమ్మ బహుమతులు పొందారు. గత తొమ్మిదేళ్ల నుంచి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రతీ సందర్భంగా పొన్నాలనాగరాజు అందచేస్తున్నారు. ఉత్సవంలో పాల్గొన్న అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# వీధి కుక్కలు, కోతుల దాడులను అరికట్టడంలో వైఫల్యం

*జనగామటౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలో రోజురోజుకు గుంపులుగుంపులుగా పెరిగిపోతున్న కుక్కలు, కోతులతో జనగామ పట్టణ ప్రజలు భయం గుప్పిట నివసిస్తున్నారని, కుక్కలను, కోతులను నివారించడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా వైఫల్యం చెందారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలపై దాడిచేస్తున్నాయని, ఆ సమయంలో ఎవరైనా వాటిని నిరోధిస్తే తప్పా విడిచి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జనగామ పట్టణంలో ఏ వార్డులో చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడులకు దిగబడుతున్నాయని వీటిని నిరోధించాలని ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మున్సిపాలిటీ పాలకమండలి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ప్రజాసమస్యలు గాలికి వదిలేసి వారికి వచ్చే కమిషన్లపైనే దృష్టిపెడుతున్నారు తప్ప కుక్కలను కోతులను నివారించకపోవడం ఫలితంగా ప్రజలు జంతువుల బారినపడి బలవుతున్నారు. శుక్రవారం ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన మాదంశెట్టి రాము కుమారుడు మహోన్నత్ ఇంటిముందు సైకిల్ తొక్కుతుండగా కుక్కలు దాడిచేయడంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు. మహోన్నత్‌కు ప్రభుత్వం మెరుగైన వైద్యచికిత్స అందించాలని ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా జనగామ అదనపు కలెక్టరన పింకేష్‌కుమార్ జోక్యం చేసుకుని జనగామ పట్టణంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

# తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలవగానే 13 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు వేయించానని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం అత్యంత వెనకబడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వెలుగుపల్లిలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామని తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేసుకున్నామని ఇందులో 2500 మంది పిల్లలుచ చదువుతారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య అందుతుందని చెప్పారు. ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని చెన్నూరు రిజర్వాయర్‌కు వచ్చే విధంగా చేసినట్లయితే తాటిపాముల, తిరుమలగిరి, తొండ, నందాపురం, అనంతారం గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని చెప్పారు. రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌ను చేసి 40 వేల ఎకరాల రైతుల భూములకు సాగునీరు అందిస్తామని చెప్పారు. బిక్కేరు వాగులో అసంపూర్తిగా ఉన్న చెక్ డ్యాంలను 60 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పూర్తి చేయిస్తే నీటితో కళకళలాడుతున్నాయని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 45 కోట్ల రూపాయలు 34 వేల మంది రైతు రుణమాఫీ జరిగిందని చెప్పారు. కళ్యాణలక్ష్మికి ఆరు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని లబ్ధిదారులకు అందించామని ఒక కోటి 24 లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించామని చెప్పారు. స్టేట్ ఫైనాన్స్ కమిటీ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి దగ్గర పట్టుబట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిధులు మంజూరు చేయించుకోవడంలో ఎమ్మెల్యే ముందున్నారని చెప్పారు. ధనిక పేద తేడా లేకుండా అందరికి ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్య వైద్యం ఉన్నప్పుడే సమాజంలో ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఎంపి కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉందని చెప్పారు. గ్రామాలలో నాయకులు



కార్యకర్తలు రైతులకు రుణమాఫీ గురించి మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చెప్పారు. పర్యాటకశాఖ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన తుంగతుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యేతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిటీ మెంబర్ సంకేపల్లి సుధీర్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ బి.లత, ఆర్డిఓ వేణు మాధవరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, మండల శాఖ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పట్టణశాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, సంకేపల్లి కొండల్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్, జమ్మిలాల్, తొండ మాజీ సర్పంచ్ శాతవాహనరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ ఆ ఊరికి అరిష్టమంట

### -దశాబద్ధాలుగా దసరా పండుగకు దూరంగా బొడ్డుగూడెం ప్రజలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

యావత్ భారతదేశమంతా దసరా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంటుంటే ఆ ఊరు మాత్రం ఆ వేడుకలకు దశాబ్దాలుగా దూరంగా ఉందంట! తెలంగాణలో బతుకమ్మ, దసరాలు పెద్దపండుగలు, ఈ పండుగలను తెలంగాణలోని ప్రతి పల్లె కులమతాల తేడా లేకుండా జరుపుకోవడం శతాబ్ధాల నుంచి కొనసాగుతుంది. అయితే పండుగను నియమ, నిష్టలు, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకొని పాపాలన్ని దూరమయ్యి, ప్రతి కుటుంబంలో వెలుగులు రావాలని దసరా పండుగను తెలంగాణ ప్రజలు జరుపుకుంటారు. దసరాను జరుపుకొని గ్రామాలు ఉండవని అంటుంటారు కానీ తెలంగాణలోని యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం ప్రజలు దసరా పండుగ జరుపుకోకుండా దశాబ్దాలు అవుతుందంట! దసరా పండుగ అంటేనే విజయాలకు అంకురార్పణగా భావిస్తారు. కానీ బొడ్డుగూడెం ప్రజలు మాత్రం దసరా పండుగ చేసుకోవడం అరిష్టంగా భావిస్తున్నారు. దశాబ్దాలకాలంగా ముందుతరాలు పాటించిన ఒరవడిని, సాంప్రదాయాన్ని బొడ్డుగూడెం ప్రజలుగా తాము కొనసాగిస్తున్నామని ఆ గ్రామప్రజలు అంటున్నారు. దసరా పండగ అరిష్టం ఎందుకన్నా దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. 50 సంవత్సరాల క్రితం దసరా పండుగ సందర్భంగా గొడవలు జరుగగా, గొడవల్లో ఒక్కరూ మరణించడంతో అప్పటి నుంచి ఆ ఊరులో దసరా పండుగ నిర్వహించడంలేదని గ్రామస్తులు చెబుతున్నారు. అయయితే ఆ గొడవల తర్వాత ఒకటి రెండుసార్లు దసరా పండుగ నిర్వహిస్తే కూడా ఊరికి




మంచి జరుగలేదని బొడ్డుగూడెం ప్రజలు చెప్పుకుంటున్నారు. దసరా పండుగ నిర్వహిస్తే ఊరికి అరిష్టమని ఇప్పటికి విశ్వసిస్తున్నారు. ఆనాదిగా వస్తున్న ఆచారాన్ని విస్మరించి దసరా నిర్వహించడంవల్ల ఊరికి అరిష్టం తప్పదని ఊరి పెద్దలు అంటున్నారు. దసరా పండుగను ఆత్మీయత, అనురాగాల సమ్మేళనానికి చిహ్నంగా జరుపుకుంటుండగా.. బొడ్డుగూడెం ప్రజలు మాత్రం దసరా పండుగను అరిష్టంగా భావించి జరుపుకోకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికైనా బొడ్డుగూడెం గ్రామప్రజలు అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తారా? లేకుంటే దసరా పండుగను జరుపుకుంటారన్నది వేచి చూడాల్సిందే.! దసరా పండుగను బొడ్డుగూడెం ప్రజలు జరుపుకోకపోవడం గత అనుభవాల ప్రకారం అనుకోవాలా? లేకుంటే గొడవలు లేకుండా గ్రామం ప్రశాంతంగా ఉండాలని నిర్వహించడంలేదో కాలమే నిర్ణయిస్తుంది.

# దుర్గామాతలకు ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణంలోని భరత్ నగర్‌లో నెలకొల్పిన దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో తెలంగాణ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్, మామిడాల ఆంజనేయులు, పిక్క శ్రీనివాస్, మంత్రి మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

### -శ్రీమాతా రాజ్యలక్ష్మి స్వరూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

చచతుర్ద భువనాధీశుడైనా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి శుక్రవారం వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పది మూడు కోట్ల దేవతలు, గోపృష్ణ దర్శనం చేయించి, శ్రీ వెంకటేశ్వర స్వామికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రాలతో బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్ధమును తీసుకువచ్చి స్వామివారికి వేయి నామాలు స్తూతిస్తూ సహస్ర నామార్చన నిర్వహించి, శ్రీ పద్మావతి అమ్మవారిని ఆలయంలోని లక్ష్మీ మండపంలో కొలువు తీర్చి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం చేసి స్వర్ణగిరి క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజున శ్రీమాతా శ్రీ రాజ్యలక్ష్మి స్వరూపంలో భక్తులకు దర్శనమివ్వగా రాజ్యలక్ష్మి అమ్మవారికి మంగళ హారతులు సమర్పించి, స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పట్టు పితాంబరాలు అందజేసి మనీ మాయ శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపం నందు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి భక్తులు మంత్రముగ్ధులైనారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను శ్రీ పద్మావతి అవమ్మవారు, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి స్వరూపంలో తిరిగి ఉత్సవంలో మేళతాళమృదంగ మంగళ ధ్వనుల మధ్య మూఢవీదులలో నిర్వహిస్తూ సహస్ర దీపాలంకరణ మండపంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి అవతారంలో సహస్ర దీపాలంకరణ మధ్య ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. వెంకటేశ్వర స్వామివారి దివ్య సన్నిధిలో అష్టలక్ష్మి మండపంలో అమ్మవారిని స్వర్ణభరణాలతో పట్టుకుదామరాలతో పూలమాలలతో అలంకరించి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పఠనం చేస్తూ అమ్మవారికి కుంకుమార్చన ఘనంగా నిర్వహిస్తూ మంగళ హారతులు సమర్పించారు.

